

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి






## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టండి

- హెల్మెట్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- జాతీయ రహదారులలో బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలలో దగ్గరలో ఉన్న ఆసుపత్రులు, అంబులెన్స్ సేవలు, అందుబాటులో గల డాక్టర్ల వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయండి
- ప్రతి టోల్ ప్లాజా వద్ద అంబులెన్స్ సిద్ధంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధి త శాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయా లని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశంలో అధికారులను ఆదేశించారు.


వివరాలు 5లో








5 లో




## మహిళను హత్య చేసిన వ్యక్తి అరెస్ట్

- హత్యకు సంబంధించిన ముఖ్యమైన సాక్ష్యాలను, బంగారం ద్విచక్రవాహనం, హ్యాండ్ కట్టర్ స్వాధీనం
- కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు









4 లో


## ద్విచక్ర వాహన దొంగల ముఠా అరెస్ట్

- 36 మోటార్ సైకిళ్లు స్వాధీనం
- గుడిపాల పోలీసుల అభినందించిన డిఎస్పీ సాయినాథ్, బెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ నాయుడు






# లక్ష్యంతో ముందుకు సాగితే విజేతలు మీరే




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ జీవితంలో తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవ దానికి ఆత్మవిశ్వాసం, పట్టుదల, ప్రణాళికలతో ముందుకు సాగితే విజేతలుగా మీరే నిలుస్తారని రిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె.ప్రకాశ్ రెడ్డి అన్నారు. బైరాగి పట్టెడలోని కొండారెడ్డి రాయలసీమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం ఎంసీఏ, ఎంబీఏ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్ డే శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి వ్యక్తి ఆస్తి డబ్బు కన్నా విద్య మిన్న అని తెలియజేశారు. పట్టుదలతో లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది ఎంతో మంది విద్యార్థులు డిగ్రీ చేత పట్టుకొని బయటకు వస్తున్నారని, వివిధ సంస్థల్లో ఉద్యోగాలు ఉన్న అర్హత పొందలేక పోతున్నారని వాపోయారు. చేసే పనిలో ఏకాగ్రత విజ్ఞానం కమ్యూనికేషన్ స్కిల్ లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని ఉద్యోగ అవకాశాలను పొందాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం కొండారెడ్డి ఆనంద రెడ్డి విజయ రెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీలు నిరంజన్ రెడ్డి మధుర అధ్యాపకులు ఎంబీఏ, ఎంసీఏ, నూతన, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి శ్రీకారం

**క్రికెట్ స్టేడియంలో క్రీడా ప్రాంగణాలు పురోగతిని పరిశీలించిన శాప్ చైర్మన్ రవి నాయుడు**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతిని స్పోర్ట్స్ కేంద్రంగా మా ర్చేందుకు అతి త్వరలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణ పనులకు శ్రీకారం చేపడతామని శాప్ చైర్మ న్ రవి నాయుడు తెలిపారు. గొల్లవాని గుం టలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియంలోని క్రీడా ప్రాంగణాల పురోగతిని శుక్రవారం అధి కారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు మరింత వేగవంతంతో నిర్దిష్ట గడువులోపు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దా మినేడు వద్ద 28.37 ఎకరాలు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ కు భూమిని కేటాయి స్తూ ప్రభుత్వ ఉత్తర్వు లు జారీ చేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, క్యాబినెట్ కు కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణ భారతదేశం లోనే నెంబర్ వన్ క్రీడా హబ్ గా మార్చేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందన్నా రు. వీలైనంత త్వరలో స్పోర్ట్స్ సిటీ నిర్మా ణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి శశిధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మైక్రోసాఫ్ట్ ఏఐ స్కిల్లింగ్ క్యాంపైన్ పై శిక్షణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఇంజినీరింగ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ ఏఐ స్కిల్లింగ్ క్యాంపెయిన్ పవర్ బిఐపై శుక్రవారం శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డాష్‌బోర్డ్ ఇన్ఏడే, డేటా విజువ లైజేషన్, డేటా ఇన్‌టిగ్రేషన్, డేటా మోడలింగ్, కార్డినాలిటీ, పవర్ క్వెరీ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ ఆధారిత ఇన్‌సైట్స్ వంటి అంశాలపై ప్రయోగాత్మక శిక్షణను అందించారు. ప్రొఫెసర్ పి వెంకటకృష్ణ కమిటీ సభ్యులు డా. ఎన్. పద్మజ, డా.ఏ. సాయి సునీల్, కె.శాలిని, డా.వి.మంజునాథ్, డా.జి.సుబా షిణి, బీటెక్ రెండు మూడవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఐపీఆర్ వర్క్ షాప్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సి టీ పీఎం ఉషా కార్యకలాపాలలో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ లా ఆధ్వర్యంలో ఐదు రోజులు పాటు నిర్వహించిన ఐపిఆర్ వర్క్ షాపు శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో తమిళనాడు అంబేద్కర్ లా వర్సిటీ, డాక్టర్ ఆర్తి రత్న, తమిళ ఐఐటీ డాక్టర్ సునీల్ కుమార్, లా విభాగాధిపతి డాక్టర్ ఎస్ మాధురి పరదేశి, సాఫ్ట్వేర్ చీఫ్ డైరెక్టర్ వెంకట విశ్వనాథ్, ఐసర్ డాక్టర్ ఆంబ్రిష్ సెక్సెనా ముఖ్య అతిథులుగా పాల్గొని ట్రేడ్‌మార్క్, భౌగోళిక సూచనలు, పేటెంట్లు, కాపీ రైట్స్ డిజైన్లలో ఐ పి ఆర్ కి ఏఐ ఏ విధంగా దోహదపడుతుందో అనే అంశాలపై ప్రసంగించారు. వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం



**తిరుమల, మేజర్ న్యూస్:** హీరో మోటో కార్ప్ సంస్థ హీరో గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని శుక్రవారం టీటీడీకి విరాళంగా అందించింది.ఆ సంస్థ ప్రతినిధులు విజయ్ కన్నన్, గణేష్ కుమార్ లు శ్రీవారి ఆలయం వద్ద వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను ఆలయ పేష్కార్ రామ కృష్ణకు అందజేశారు.

## ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం

**- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌లో ప్రజా సమస్యలు పరి ష్కారం కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజలు అర్జీలను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి స్వీకరించారు. ప్రజల సమస్యలను పూర్తిగా ఆలకించిన అనంతరం, సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ సేవలను మరింత వేగవంతం చేయడానికి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల అలసత్వం వహించినా, నిర్లక్ష్యం చూపినా సహించేది లేదు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి.. ఎస్సై కొండపనాయుడు



**తడ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తడ మండల ప్రజల కోసం పోలీస్ శాఖ మరింత దృష్టి పెట్టారు.. ఈ మధ్య కాలంలో జరిగిన అనేక రోడ్డు ప్రమాధాలను దృష్టిలో ఉంచుకుని శుక్రవారం మీ భద్రత మా బాధ్యత అంటూ తడ మండల ఎస్సై కె కొండపనాయుడు పికెటింగ్ ఏర్పాటు చేసి వాహనదారులకు పలు సూచనలు ఇస్తున్నారు. అందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మీ ప్రాణాలకు ఎలాంటి హాని కలుగకుండా క్షేమంగా ఇంటికి చేరాలన్నారు.

## మండల స్థాయి ఎన్నికల అధికారుల అక్రమ వ్యవహారంపై జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గం నింద్ర-విజయపురం ఎంపీపీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు, ఆర్వోలు కూటమి నేతల ఒత్తిడికి తలొగ్గి, ఎన్నికల నిబంధనలను పక్కన పెట్టి పూర్తిగా ఏకపక్ష పాలన నడిపించారు. ఈ రోజుల్లో కూడా ఇలా బహిరంగంగా నిబంధనలు ఉల్లంఘించడం ప్రజాస్వామ్యానికి అవమానం ఎన్నికల కేంద్రం అంటే దేవాలయం అక్కడ కూడా ఒత్తిడి రాజకీయాలు నడవడం సిగ్గుచేటు ఎంపీటీసీలను లోపలికి అనుమతించకుండా బయటే నిలబెట్టి ఎన్నికలు నిర్వహించడం ఇది ఎన్నికలా? లేక ముందే రాసిన నాటకానికి చివరి సీన్నా ఇంతటి అక్రమాలు నింద్ర-విజయపురంలో మాత్రమే జరగగలవంటే అక్కడి అధికారుల ధైర్యానికి కోపం రావాలా? లేక బాధపడాలా?" నింద్ర, నగరి, విజయపురం మండలాల్లో ఎంపీటీసీలను పోలింగ్ కేంద్రాల నుంచి దూరంగా ఉంచి, చట్టానికి విరుద్ధంగా ఎన్నికలు జరిపిన తీరు ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రమాదంలోకి నెట్టింది. మండల ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీటీసీలను లోనికి అనుమతించకపోవడం కేవలం నిబంధనల ఉల్లంఘనే కాదు ఇది ఓట్ల హక్కును నొక్కిపెట్టే ప్రయత్నం నగరి నియోజకవర్గం, నింద్ర మరియు విజయపురం మండలాల ఎంపీటీసీలు ఒకే స్వరంతో చెబుతున్నారు. జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఈ అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మా డిమాండ్ చేశారు.

## భద్రాచలం సమీపంలో ఘోర రోడ్డుప్రమాదం

**- 9మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు మృతి**

**- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** భద్రాచలం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ యాక్సిడెంట్లో చిత్తూరు ఉమ్మడి జిల్లాకు చెందిన తొమ్మిది మంది మృత్యువాత పడ్డారు. ఈ ఘటన పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తక్షణం స్పందించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలను తెలుసు కున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ...మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. బాధిత కుటుం బాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

## విద్యుత్ వినియోగదారులకు గమనిక..

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** 13-12-2025 (శని వారం) ఉదయం 08:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 132/33 కె.వి శాంతిపురం సబ్ స్టేషన్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ మర మ్మతు పనుల నేపథ్యంలో శాంతిపురం, రామకుప్పం మరి యు వి.కోట మండలాల పరిధిలోని 19 33/11 కె.వి సబ్ స్టేషన్లకు చెందిన మొత్తం 10 ఫీడర్లపై (33 కె.వి )విద్యుత్ సరఫరా నిలిపివేయబడనున్నట్లు రెస్కో చైర్మన్ విజి ప్రతాప్ డివిజనల్ ఇంజనీర్ హిమ్మత్ సాగర్ తెలిపారు.

## నేడు పాఠశాలలకు సెలవు లేదు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలో వర్షాల కారణంగా అక్టోబర్ 28వ తేదీన పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని, అందుకు బదులుగా నేడు రెండవ శనివారం పని దినముగా ప్రకటించామని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వాహనాల తనిఖీ

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని పెద్దపంజాణి ఎస్సై మారెప్ప అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట తన సిబ్బందితో వాహనాలను తనిఖీలు నిర్వ హించారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలను లైసెన్స్ , ఆర్ సి లేకుండా నడపరాదని అదేవిధంగా ద్విచక్ర వాహనాలను హెల్మెట్ లేకుండా, కార్లను సీట్ బెల్ట్ లేకుండా నడపరాదని ఈ సంద ర్భంగా డ్రైవర్లను హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన పై వాహనదారులకు అవగాహన కల్పించారు.



# భూసార పరీక్షలతో రైతులకు ఆదాయం



**గూడూరు మేజర్ న్యూస్** భూసార పరీక్షలు అను సరించి వ్యవసాయం చేయడం వల్ల రైతులకు అధిక దిగుబడి సాధించే దుకు అవకాశం ఉంటుం దని వ్యవసాయ శాఖ అధికారి భవాని పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవ సాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి మాట్లా డుతూ భూసార పరీక్ష మరియు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడమే కాక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారందరూ తమకు సంబంధించిన రైతు సేవా కేంద్రాల నుండి తమ యొక్క భూసార పరీక్ష ఫలితాల కార్డులను తప్పక తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను వాడడం యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది మరియు చిల్లకూరు మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే యోగా చేయాలి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఏజీఎం సురేష్, ఆర్ ఐ శ్రీధర్ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ విద్యార్థినీ విద్యార్థులచే పట్టణంలోని ముడెప్ప సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఫిజికల్ ఫిట్నెస్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే యోగా చేయాలని, యోగ వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, జీర్ణ సమస్యలు తగ్గి శ్వాస క్రియలలో ఇబ్బందులు తొలగుతాయన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు కరాటే, మ్యూజిక్ ,సూర్య నమస్కారం ,యోగ ఆసనాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే ప్రజలకు కూడా యోగా వల్ల కలుగు ప్రయోజనాలు తెలపడం కోసమే విద్యార్థినీ విద్యార్థులచే ర్యాలీ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఆర్. శ్రీనివాసులు రెడ్డి



**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని లక్కనపల్లి పంచాయతికి చెందినటువంటి ఆర్. శ్రీనివాసులు రెడ్డిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయని తెలిపారు.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, పార్టీలో నాకు ఇంతటి గౌరవం ఇచ్చినందుకు వైసీపీ పార్టీ కోసంనా సాయశక్తుల పనిచేస్తానని, ముఖ్యంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలం, జిల్లాలో పర్యటించి సత్తా చాటుతామని, 2029 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిని చేయడానికి అందరు కలిసి పనిచేస్తామని తెలిపారు. నాకు పార్టీలో ఈపదవి రావడానికి కృషిచేసిన పార్టీ పెద్దలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మండలం,జిల్లాలోని వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున్న అయననుకలసి అభినందించారు.

## మహిళలు ఆదర్శ సమాఖ్యలుగా ఎదగాలి: ప్రసన్న కుమారి



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ఆవరణంలో ఉన్న వెలుగు కార్యాలయంలో ఆదర్శ గ్రామం, మండల సమాఖ్యలు ఏ విధంగా ఉండాలన్న దాని పై శుక్రవారం మండల సమాఖ్య కార్యనిర్వాహణ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వెలుగు ఏ.పి.యం. ప్రసన్న కుమారి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం గత 25 సంవత్సరాలగా వెలుగు సంఘం, ప్రతి గ్రామంలో పొదుపు సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో బ్యాంక్ ల సహకారంతో లోన్లు ను తీసుకుని మీరు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్ధికంగా బలపడాలని అన్నారు. మహిళలు సంయుక్తంగా ఉండి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేయలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సి. సిలు. క్రిష్ణయ్య,ఉమా శంకర్, సుదాకర్, మునెయ్య, సుదర్శన, జయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ క్రిస్మస్ సంబరాలకు ఎలమంచిలి ప్రవీణ్‌కు ఆహ్వానం



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శుక్రవారం యూఏఈ దేశంలోని లోని దుబాయ్ నందు జరిగిన క్రిస్మస్ సంబరాల సందర్భంగా కోఆర్డినేటర్ నీలా శామ్యూల్ రత్నం మాట్లాడుతూ క్రిస్మస్ సంబరాలలో భాగంగా యెహోవా షాలోమ్ ప్రార్థన మందిరం స్త్రీల క్రిస్మస్ ఆరాధన కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా బిషప్స్ కౌన్సిల్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కు ఆహ్వానం అందిందని తెలిపారు. 14వ తేదీ ఆదివారం 12 గంటల నుండి రెండున్నర గంటల వరకు ఈ కార్యక్రమం జరగనున్నదని, అనంతరం గ్రాండ్ ఎక్సెల్సి యర్ హోటల్ నందు విందు ఏర్పాటు చేస్తున్నట్లు చర్చి పాస్టర్ రెవరెండ్ సంపద రావు ఆడిదల, పాస్టర్ నల్లి మోహనరావు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుండి నాలుగున్నర గంటల వరకు యూఏఈ దేశంలోని దుబాయ్ కెరీర్ బిల్డింగ్ నందు గల ఫెయిత్ ఫుల్ గాస్పెల్ కరామ చర్చ్ నందు ముఖ్య ప్రసంగీకులుగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ని,ఆ చర్చి పాస్టర్ సరేలే యేసు, సిస్టర్ మేరీ జ్యోతిలను ఆహ్వానించారు. కార్యక్రమానికి బ్రదర్ ప్రవీణ్ చే దేవుని సంగీత విభావరి ఉంటుందని తెలిపారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ నీల శామ్యూల్ మాట్లాడుతూ 12 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పలు కార్యక్రమాలలో పాల్గొని ఉన్నారని తెలిపారు.

## ఏపీసిసిఐఎఫ్ ఎక్స్ పో కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ సిసిఐఎఫ్) ఎక్స్ పో కార్యక్రమం విజయవాడలో ఈనెల 12,13,14వ తేదీలలో జరిగే కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు హాజరైనట్లు ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి. చౌదరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమైందని, వ్యాపారులకు సంబంధించిన అనేక స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యాపారులకు సంబంధించిన కొత్త కొత్త అంశాలు ఈ ఎక్స్ పో కార్యక్రమంలో తెలుసుకునే అవకాశం ఉందన్నారు.ఈ ఎగ్జిబిషన్ ద్వారా వారి వ్యాపారాన్ని మరింత అభ్యున్నతి వైపు మలుచుకునే అవకాశం ఉందన్నారు.రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వ్యాపారస్తులు రావడం వల్ల వారికి ఉన్న అనేక సందేహాలు సెమినార్ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవచ్చన్నారు. తిరుపతి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు.ఈ ఎక్స్ పో కార్యక్రమం వ్యాపారస్తులకు ఉచిత ప్రవేశం కల్పించడం జరిగిందన్నారు. కావున ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు ఇచ్చారు.

## వాజపేయి విగ్రహ ఆవిష్కరణకు ప్రజలు తరలిరండి: బిజెపి నేత కోలా ఆనంద్




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అటల్ - మోదీ సుపరిపాలన బస్ యాత్ర"లో భాగంగా రేణిగుంట నందు జరుగుతున్న "అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ హాజరు కానున్నారు. అందులో భాగంగానే శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ హాజరై మాట్లాడుతూ అటల్ జీ 100 వ జయంతి సందర్భంగా ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరణ చేసే కార్యక్రమంలో భాగంగా రేణిగుంట సమీపంలో మర్రిగుంట నేషనల్ హైవే సర్కిల్ వద్ద అంగరంగ వైభవంగా విగ్రహం ఏర్పాటు, బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ, జనసేనా, తెలుగుదేశం పార్టీలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, దేవస్థానం పాలకమండలి సభ్యురాలు శ్రీమతి చాగనం శైలజ, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, గరికపాటి రమేష్ బాబు, ఈరబోయినా లోకేష్, గురవయ్య, వెంకటేష్, కుమార్, రవిచంద్ర, రవి, యతీష్, కిశోర్ రెడ్డి, రాజనాల, దొరబాబు, శివ, విద్యాసాగర్, సురేష్, భరత్ నాయుడు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతోనే స్నేహితుడి హత్య

**- యువకుడి మృతదేహం వెలికితీత**
**- మదనపల్లి తహశీల్దార్ సమక్షంలో పంచనామా**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీనివాస మంగాపురం సమీపంలో హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ యువకుడి మృతదేహాన్ని మదనపల్లి పోలీసులు వెలికి తీసి మదనపల్లి తహశీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లి రూరల్‌కు చెందిన ఆవుల నరసిహులు, నాగరాజు, కత్తి నరసింహులు నారాయణస్వామి, చంద్రగిరి మండలం నరసింగాపురంకు చెందిన మునిరాజ స్నేహితులు. వీళ్లు రాత్రిపూట తంత్ర వైద్యం, గుప్త నిధులు తవ్వకాలు చేస్తారు. అయితే ఆవుల నరసింహులు తన భార్య సన్నిహితంగా ఉండటంపై నాగరాజు ఆగ్రహించాడు. అనుమానంతో ముందస్తు పథకం ప్రకారం అక్టోబర్ 27న తాంత్రిక వైద్యం ఆవుల నరసింహులు, నారాయణ స్వామి, కత్తి నరసింహులను మదనపల్లెలో బస్సు ఎక్కించి నరశింగాపురానికి పంపారు. వాళ్లకు తెలియకుండా వెనక మరో బస్సు ఎక్కి శ్రీనివాసమంగాపురంలో నాగరాజు దిగాడు. ముందుగానే తన స్నేహితుడైనముని రాజాకు ఫోన్ చేసి బస్సులో వస్తున్న నరసింహులను నర్సింగాపురానికి తీసుకురమ్మని చెప్పాడు. అనంతరం ఆవల నరసింహులు ఒక్కడినే శ్రీనివాసమంగాపురానికి పిలిపించారు. ద్విచక్ర వాహనంలో ఎక్కించుకొని అటవీ ప్రాంతంలోని మామిడి తోపు వద్దకు నాగరాజ, మునిరాజ తీసుకువెళ్లారు. ఆవుల నరసిహులును అక్కడ హత్య చేసి పూడ్చిపెట్టారు. తన భర్త ఆవుల నరసిహులు కనబడటలేదని భార్య విజయలక్ష్మి ఫిర్యాదుతో మదనపల్లి రూరల్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారించి ఫోన్ కాల్స్ ఆధారంగా నాగరాజును పట్టుకోవడంతో నేరాన్ని అంగీకరించారు. విషయం తెలుసుకున్న మదనపల్లి పోలీసులు శుక్రవారం నిందితులను మృతదేహాన్ని పాతిపెట్టిన ప్రాంతానికి తీసుకువచ్చి తహశీల్దార్, మదనపల్లి రూరల్ సిఐ, ఎస్సై సమక్షంలో వెలికితీసి పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహానికి ప్రభుత్వ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించే పనిలో పోలీసులు. నరసిహులు భార్య, బంధువులు బోరు వినిపించారు.





## మచ్చలేని నాయకుడు అటల్ బిహారీ వాజపేయి : కోలా ఆనంద్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ, కార్యక్రమం విజయవంతం చేయా లని ఆహ్వాన పత్రికను విడుదల చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్. శుక్రవారం రేణిగుంట ప్రెస్‌క్లబ్‌లో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. అటల్ బిహారీ వాజపేయి 100 వ జయంతి సందర్భంగా 14న రేణి గుంట మర్రిగుంట జాతీయ రహదారి వద్ద కాంస్య విగ్రహ ఆవిష్క రణ, నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "ఉత్తరా ఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీ" హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన బీజేపీకి వాజపేయి వ్యవస్థాపకుడు అన్నారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి నాయకులు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ, జనసేనా, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వన్నెల క్షత్రియ కార్పొరేషన్ తేజోవతి ,రాష్ట్ర మొదలియార్ వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ బీడీ బాలాజీ , బిజెపి నాయకులు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీయూ పరిధిలో ఈ ఏడాది మార్చి, జూలైలో జరిగిన ఎల్ఎల్ఎమ్ ఫస్ట్ సెమిస్టర్, మూడవ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి ఫలితాలను శుక్రవారం విడుదల చేసినట్లు ఎగ్జామినేషన్ డీన్ ప్రొఫెసర్ సురేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ ఏడాది ఏప్రిల్లో జరిగిన దూరవిద్య ఎమ్ఎల్ఐఎస్సీ పరీక్షలను సైతం విడు దల చేసినట్లు తెలిపారు. ఫలితాల కోసం అభ్యర్థుల వర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు.

## శ్రీసిటీ పరిశ్రమల సామాజిక బాధ్యత కార్యక్రమాలు

**- చెరివి, నాగనందాపురం పాఠశాలలకు క్రీడా పరికరాలు పంపిణీ**
**- జిల్లా అగ్నిమాపకశాఖకు 6 పోర్టబుల్ జనరేటర్లు వితరణ**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపనీస్ కంపెనీస్ గ్రూప్ టి హెచ్ కె పరిశ్రమల తమ కార్పొరేట్ సామాజిక భాధ్యత చర్యల్లో భాగంగా శుక్రవారం వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించారు. సత్యవేడు మండలం చెరివి, వరదయ్యపాళెం మండలం నాగానందపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు జపనీస్ కంపెనీస్ గ్రూప్ రూ. 2 లక్షల విలువైన క్రీడా పరికరాలు అందచేసింది. ఇందులో చిన్న పిల్లలు ఆరుబయట ఎంతో ఇష్టంగా ఆడుకునే ఊయల, స్వింగ్, సీసా వున్నాయి. ఈ కార్యక్రమంలో జపనీస్ కంపెనీస్ గ్రూప్ ప్రతినిధులు తకేషి ఒగావా (మియామా ఎలక్ట్రిక్ ఇండియా), మగోషి (ఆల్ఫోక్), తోమిటా (ఐసాన్), ఉచిదా (డైకి అల్యూమినియం), కొమొరి (డైకి అల్యూమినియం), రాజీవ్ (ఐఎంఓపి) హాజరై విద్యార్థులను ఉత్సాహపరుస్తూ ఆటల్లో పాల్గొన్నారు.మరో కార్యక్రమంలో ప్రకృతి విపత్తుల సమయాల్లో విద్యుత్ లైట్లకు వినియోగించే రూ. 3.5 లక్షల విలువైన 6 మినీ జనరేటర్లను టి హెచ్ కె పరిశ్రమ జిల్లా అగ్నిమాపకశాఖకు పంపిణీ చేసింది. శ్రీసిటీ ఫైర్ స్టేషన్ ఆవరణలో టి హెచ్ కె డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ మకోటో సాటో, హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ పురుషోత్తమన్ చేతుల మీదుగా జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్యకు జనరేటర్లను లాంఛనంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు అగ్నిమాపక అధికారి రాజయ్య, శ్రీసిటీ సెక్యూరిటీ చీఫ్ రమేష్, టి హెచ్ కె మరియు శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.జపనీస్ కంపెనీస్ గ్రూప్ టి హెచ్ కె సీఎస్ఆర్ చర్యలను శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి అభినందించారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. అలాగే పలు విపత్తుల సమయాలలోను శ్రీసిటీ పరిశ్రమలు తమ వంతు మద్దతును తెలియచేస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు.

# అపర భగీరథులు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్.. అభివృద్ధిలో నోకాంప్రమైజ్

### పారిశుద్ధ్య కార్మికులకు ఆయిల్, సబ్బులను అందించిన 32వ డివిజన్ అధ్యక్షురాలు హేమ



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టి దానిని విజయవంతంగా అమలు పరచడంలో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆపర భగీరధు నిలా అలాగే అభివృద్ధి పనులలో ఎలాంటి కాంప్రమైజ్ లేకుండా నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తున్నారని చిత్తూరు నగరపాలక సంస్థ 32వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతి పేర్కొన్నారు. శుక్రవారం 32వ డివిజన్ పరిధిలో నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ స్ఫూర్తితో పారిశుధ్య కార్మికులకు ఆయిల్స్ బాటిల్‌తో పాటు సబ్బులను అందించారు. హేమావతి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అపర భగీరథవలే నియోజకవర్గ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారని అందులో ఏవిధంగా కూడా కాంప్రమైజ్ కాకుండా అభివృద్ధి ధ్యేయంగా ముందుకెళ్తున్న ఏకైక శాసనసభ్యులు ఆయనేనన్నారు. వందసంవత్సరాల చరిత్ర కలిగిన చిత్తూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూలేని అభివృద్ధి కార్యక్రమాలను గురజాల జగన్మోహన్ చేస్తున్నారన్నారు. చిత్తూరు నియోజకవర్గకేంద్రాన్ని తరతరాలుగా పట్టిపీడిస్తున్న ట్రాఫిక్‌భూతాన్ని రూపుమాపడం కోసం రహదారుల విస్తరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నూతన రహదారులను వేస్తున్నారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉడుత భక్తిగా 32వ డివిజన్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికుల తన వంతు సేవా కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆయిల్‌ప్యాకెట్స్, చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం అందిస్తున్నారని అయినా వారు వేకువజామున ఐదు గంటలకే పారిశుద్ధ్య పనులలో నిమగ్నంగా ఉండడంతో చలికి పగుళ్లు ఏర్పడుతున్నాయని దానిని గుర్తించి తాను వీటిని వారికి అందిస్తున్నానని దీనిని ప్రతినెల వారికి అందించనున్నానన్నారు. అలాగే డివిజన్ పరిధిలో అవసరమైన పనులను చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ దృష్టికి తీసుకె ళ్లడం జరిగిందని ఇప్పటికే అవసరమైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయని అవసరమైన మరికొన్ని పనులు కూడా ఆయన ఆదేశాలతో చేపడుతానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, శానిటేషన్ మేస్త్రి దాము టిడిపి నాయకులు త్రిమూర్తి నాయుడు, రవికుమార్, మురళి, ప్రియా పాల్గొన్నారు.






## వైభవంగా డాక్టర్ హరిబాబు యాదవ్ జన్మదిన వేడుకలు

**తిరుపతి వైద్యం, మేజర్‌న్యూస్:**

స్పర్శ హాస్పిటల్ ప్రముఖ వైద్యుడు డాక్టర్ హరిబాబు యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఆర్‌ఆర్ యాదవ్, శంకర్ యాదవ్, జీవా యాదవ్, శేఖర్‌యాదవ్, చిరంజీవి యాదవ్, చంద్ర యాదవ్ తదితర అభిమానులు ఈ వేడుకలను వైభవంగా నిర్వహించారు. డాక్టర్ హరిబాబు యాదవ్ వైద్యరంగంలో అందిస్తున్న సేవలు, పేద, మధ్యతరగతి ప్రజల పట్ల చూపే మానవతా దృక్పథం, రోగుల చికిత్సలో ఆయన చూపే అంకితభావం ప్రశంసనీయం అని అభిమానులు తెలిపారు. అభిమానులు ప్రత్యేకంగా కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ అన్నింటినీ అభిమానులు ఎంతో శ్రద్ధగా, సమగ్రంగా చేసిన విధానం అందరి ప్రశంసలు అందుకుంది. సమాజ సేవలో ముందుండే డాక్టర్ హరిబాబు యాదవ్ మరిన్ని ఉన్నతస్థాయిలకు చేరాలని వేడుకలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు.



## ద్విచక్ర వాహనాల దొంగల గ్యాంగ్ అరెస్ట్

**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్వాధీనంగుడిపాల పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా వాహనాల దొంగతనాలు చేస్తున్న అంతర్‌రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగల గ్యాంగ్‌పై పోలీసులు గొల్లమడుగు వాహనం తనికే చేస్తుండగా ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 36 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేయడం పెద్ద విజయంగా పోలీసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సాయినాథ్, బెస్ట్‌సర్కిల్‌ఇన్స్పెక్టర్ శ్రీధర్‌నాయుడు పాల్గొన్నారు. డిఎస్పి సాయినాథ్ మాట్లాడుతూ స్వాధీనం చేసిన వాహనాల విలువ సుమారు రూ. 25 లక్షలు.అరెస్ట్ అయిన నిందితులుకిరణ్ కుమార్- చిత్తపార, గుడిపాల మండలం, వై.రముత్తు,లత్తేరి, తమిళనాడు, జయసూర్య, కాట్పాడి, తమిళనాడు పోలీసుల సమాచారం ప్రకారం, 2020లో కిరణ్ పల్లూరుకు చెందిన జయప్రకాశ్‌తో కలిసి వాహనాల దొంగతనాలు ప్రారంభించాడు. అప్పటి నుంచి చిత్తూరు, గుడిపాల, యాదమరి, కాగా తమిళనాడులో వెల్లూరు-కాట్పాడి ప్రాంతాల్లో వరుసగా వాహనాలను దొంగిలిస్తూ వచ్చాడు. అనేక కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ మళ్లీ నేరాలకు పాల్పడి, జైలులో వైరముత్తు, జయసూర్యతో కలిసి గ్యాంగ్‌గా ఏర్పడి దొంగతనాలు కొనసాగించారు. పోలీసుల చాకచక్యం- భారీ రికవరీ అందిన విశేష సమాచారంతో గొల్లమడుగువద్ద ట్రాప్ వేసిన పోలీసులు ముగ్గురిని పట్టుకుని విచారించగా 36వాహనాల దొంగతనాలకు సంబంధించిన క్లూస్ బయట పడ్డాయి. వీరి చూపించిన ప్రదేశాల్లో పోలీసులు వాహనాలను స్వాధీనం చేశారు. కిరణ్‌పై 8కేసులు వైరముత్తుపై 29కేసులు జయసూర్యపై 3కేసులు ప్రధాన నిందితుల్లో ఒకరైన జయప్రకాశ్ పరారీలో ఉండగా, అతడిని కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని గుడిపాల ఎస్సై రామ్మోహన్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేసిన గుడిపాల పోలీసుల చర్యకుప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు. గుడిపాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం..ఒకరు మృతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో బూతు సుబ్రహ్మణ్యం(65) మృతి చెందారు. శుక్రవారం ఉదయం ఫ్లైఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో చిల్లకూరు మండలం, ఓడూరు గ్రామానికి చెందిన బి.మణి అనే వ్యక్తి మృతి చెందారు. మృతుడు ప్రస్తుతం నెల్లూరు నగరం చైతన్యపురిలో నివాసం ఉన్నట్టు, బైకుపై వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు గూడూరు రూరల్ ఎస్సై తిరుపతయ్య తెలియజేశారు.



## కాణిపాకంలో వైభవంగా ఆలయ పాలకమండలి సభ్యుల అభినందన సభ

**ఐరాల (మేజర్‌న్యూస్):** కాణిపాకం ప్రాచస్త్యాన్ని దశ దిశల వ్యాప్తి చేయాలని కాణిపాకం దేవస్థానం పాలకమండలికి పలువురు వక్తలు దిశానిర్దేశం చేశారు ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం దేవస్థానం పాలకమండలికి అభినందన సభ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ కుప్పం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ టీటీడీ బోర్డు సభ్యులు గౌని వారి శ్రీనివాసులు టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ కాణిపాకం దేవస్థానం ప్రతిష్ట దేశాలకు పూర్తిగా తెలుసునని అయితే ప్రపంచ స్థాయిలో కాణిపాకం చూస్తే విస్తరింప చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలక మండలిని విస్తరించి వివిధ రాష్ట్రాలు జిల్లాలకు బోర్డు సభ్యులుగా నియమించడం జరిగిందని అన్నారు ఈ సభ్యులు నిష్టతో కాణిపాకం అభివృద్ధికి సహకరించాలని కోరారు ఒక్కొక్క సభ్యుడు ఏదోరకంగా కాణిపాకం దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని వక్తలు సూచించారు. చైర్మన్ నాయుడు మాట్లాడుతూ తనకు రెండవసారి పాలకమండలి చైర్మన్గా అవకాశమిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అలకు జీవితాంతం కృతజ్ఞుడుగా ఉంటానని తెలిపారు. అలాగే కాణిపాకం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్ బోర్డు సభ్యులు కత్తి సుధాకర్ రెడ్డి చంద్రశేఖర్ బివి నరేష్ వరలక్ష్మి శాంతమ్మ సుబ్రమణ్యం రెడ్డి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయానికి రూ.20లక్షలు అంబులెన్స్ విరాళం

**ఐరాల (మేజర్‌న్యూస్):** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి భక్తులు సౌకర్యార్థం ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంక్ వారు రూ. 20లక్షలు విలువ చేసే నూతన అంబులెన్స్ వాహనాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణబ్యాంక్ ఛైర్మెన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి చేతులు మీదగా శుక్రవారం ఉదయం విరాళంగా అందజేశారు. అనంతరం ఈ విరాళ దాతలకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ వి.సురేంద్రనాయుడు, ఆలయ ఎఈఓ రవీంద్ర బాబులు చేతులు మీదగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎఈఓ ధనపాల్, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ విష్ణు చరణ్, కాణిపాకం బ్రాంచ్ మేనేజర్ శ్రీనాధ్ పాల్గొన్నారు.

# టీటీడీ డైరీలు, క్యాలెండర్లకు భక్తుల నుండి విశేష స్పందన

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలకు దేశ విదేశాలలోని శ్రీవారి భక్తుల నుండి విశేష స్పందన వస్తోంది. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సరం 12 పేజీల క్యాలెండర్లు -13 లక్షలు, 6 పేజీల క్యాలెండర్లు- 75 వేలు, పెద్ద డైరీలు - 8.50 లక్షలు, చిన్నడైరీలు-3 లక్షలు, టేబుల్ టాప్ క్యాలెండర్లు 1.50 లక్షలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్లు-2.50లక్షలు, పద్మావతి అమ్మవారి పెద్దక్యాలెండర్లు-10 వేలు, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు-3లక్షలు, టీటీడీస్థానిక ఆలయాల క్యాలెండర్లు-10వేలు ఆకర్షణీయంగా ముద్రించి అందుబాటులో ఉంచింది.

**తిరుమల, తిరుపతిలో...** తిరుమల, తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం ఎదురుగా సేల్స్ సెంటర్, గోవిందరాజ స్వామివారి ఆలయం సమీపంలోని ధ్యానమందిరం, శ్రీనివాసం, విష్ణునివాసం ప్రాంతాల్లోనూ, తిరుచానూరులో ఉన్న టిటిడి పబ్లికేషన్ స్టాల్స్‌లలో అందుబాటులో ఉన్నాయి. బయటి ప్రాంతాల్లో చెన్నైలోని శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాలు, హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ, వైజాగ్ లోని శ్రీవారి ఆలయాలు, ముంబయి, న్యూఢిల్లీ, వేలూరు, కాంచీపురంలోని సమాచార కేంద్రాలు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలులోని టీటీడీ కల్యాణమండపాల్లో క్యాలెండర్లు, డైరీలు విక్ర యిస్తున్నారు. అదేవిధంగా ఒంటిమిట్టలోని కోదండరామస్వామివారి ఆలయం, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామివారి ఆలయాలతో పాటు టీటీడీ అనుబంధ ఆలయాల్లో డైరీలు, క్యాలెండర్లు సిద్ధంగా ఉంచారు.

**ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చు...** అదేవిధంగా డైరీలు, క్యాలెండర్లు టిటిడి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో భక్తులకు విక్రయిస్తోంది. ఇందులో 12 పేజీల క్యాలెండర్, డీలక్స్ డైరీ, చిన్నడైరీ, టేబుల్‌టాప్ క్యాలెండర్, 6పేజీల 3డి క్యాలెండర్లను టిటిడి వెబ్‌సైట్ ద్వారా (%www.tirumala.org, ttdevasthanams.ap.gov.in%) ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న భక్తులకు తపాలా శాఖ ద్వారా పంపబడుతుంది.

**డీడీ తీసి పంపొచ్చు...** భక్తులు డిడి తీసి పంపినా టిటిడి క్యాలెండర్, డైరీలను పొందవచ్చు. ఇందుకోసం కార్యనిర్వహణాధికారి, టిటిడి, తిరుపతి పేరిట ఏదైనా జాతీయ బ్యాంకులో డిడి తీసి కవరింగ్ లెటర్‌తో కలిపి డిప్యూటీ ఈఓ, పుస్తక ప్రచురణల విక్రయ విభాగం, ప్రెస్ కాంపౌండ్, కెటి.రోడ్, తిరుపతి అనే చిరునామాకు పంపాల్సి ఉంటుంది. తపాలాశాఖ ద్వారా భక్తులకు టిటిడి క్యాలెండర్, డైరీలను పంపుతామన్నారు. రవాణా ఛార్జీలను అదనంగా తపాలా శాఖకు చెల్లించాల్సి ఉంటుంది. క్యాలెండర్, డైరీలకు సంబంధించిన ఇతర సమాచారం కోసం 0877-2264209 నంబర్లలో సంప్రదించవచ్చు.





# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టండి

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధితశాఖలు సమన్వయంతో సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహిం చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసు కోవడంలో భాగంగా ప్రధానంగా ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు రెవెన్యూ శాఖల తో పాటు అత్యవసర వైద్య సేవలను అందించే దుకు అవసరమైన పూర్తి సమాచారంను డిసిహెచ్ఎస్, డిఎంఅండ్‌హెచ్ఓ కలిసి సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చిత్తూరు జిల్లాలోని ఎన్.హెచ్-140 రహదారి పరిధిలో ఉన్న అన్ని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి ఎన్ హెచ్ 140- 2, ఎన్ హెచ్ 69-10, ఎన్ హెచ్ 42-10,(22) బ్లాక్ స్పాట్స్ తొలగిం చడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్‌హెచ్-69 కలెక్టర్ కార్యాలయం నుండి తమిళనాడు సరిహద్దు వరకు ఉన్న ఈ



మార్గంలో గుర్తించిన బ్లాక్ స్పాట్లను అవసర మైన భద్రతచర్యలను అత్యంత ప్రాధాన్యంతో చేపట్టాలని వీటిలో భద్రతా సూచికల ఏర్పాటు, సోలార్ బ్లింకర్లు, రోడ్ సైన్ బోర్డులు, రోడ్ మార్కింగ్‌లు, పెయింటింగ్ లు, తగినంత వెలుగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సిఎంసి ముందు హైవే లైటింగ్ కనెక్షన్, సోలార్ బ్లింకర్లు, ట్రాన్స్‌వర్స్ బార్ మార్కింగ్ లు రోడ్ మార్కింగ్‌లు ఏర్పాటు చేయబడి నవి. చిత్తూరు వైపు నుండి గుడిపాల వైపు వెళ్లే దారిలో ఒక డివైడర్ ఏర్పాటు చేయ బడింది. ఈ డివైడర్ వద్ద హైవే లైటింగ్ కనెక్షన్ అవసరం ఉంది. సోలార్ బ్లింకర్ దెబ్బతిన్నది, డ్రమ్స్ కూడా దెబ్బతి న్నాయి. డివైడర్ ప్రారంభంలో రంబుల్ స్ట్రిప్స్ రేడియమ్ రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలి. అవసం మైన అన్ని సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి. ఎన్‌హెచ్ఏఐ జాతీయ రహదారులలో జరుగుతున్న ప్రమా దాల నివారణకు జాతీయ రహదారుల అధికారులు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిక్, సోలార్ లైటింగ్, సైన్ బోర్డులు ఏర్పాటుచేసేలా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో నుండి తిరుపతికి వెళ్లే వాహనదారులకు ముందస్తుగానే సూచిక బోర్డులు లేక పోవడంతో వాహనదారులు ఇబ్బందిపడుతు న్నారని, జాతీయరహదారుల వెంట క్రాసింగ్ రోడ్స్‌కు ముందుగానే తిరుపతికి వెళ్లే మార్గా లను సూచించడం ద్వారా వాహన దారులకు సౌకర్య వంతంగా ఈ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు హెల్మెట్ వాడటం గురించి పాఠశాలలో, జూనియర్‌కళాశాలలో, ఐటిఐలో, పాలిటెక్నిక్ నందు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ నిరంజన్‌రెడ్డి, ఎన్‌హెచ్ఏఐ పీడీ, వెంకటేశ్వర్లు, ఆర్అండ్ బి, శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు చందు, కార్తికరెడ్డి, రవీందర్‌రావు, ఆర్‌అండ్‌బి ఎస్ఈ సురేష్ బాబు, ఆర్టిసి అధికారి రాము, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ సుధా రాణి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రజాదర్బార్ లక్ష్యం

### రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజాదర్బార్ యొక్క లక్ష్యం అని తిరుపతినియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. శుక్రవారం మాజీఎమ్మెల్యే స్వగృహం వద్ద సుగుణమ్మ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. తిరుపతి నియోజకవర్గం లోని పలు డివిజన్లకు చెందిన



ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సుగుణమ్మకు అందజేశారు. మొత్తం 48 అర్జీలు వచ్చాయని, ఇంటి స్థలాలకోసం, పెన్షన్ల కోసం, ఇంటి స్థలాల కోసం, రేషన్ కార్డుల కొరకు, విద్యుత్ స్తంభం తొలగించడం వంటి వాటితో పాటు మరికొన్ని సమస్యలు అర్జీల రూపంలో వచ్చాయని తెలిపారు. అనంతరం మీడియాతో సుగుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, తము కూడా ప్రతివారం తమ స్వగృహం వద్ద నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని సమస్యలను విన్నవిస్తున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు పురమాయించి వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్య దర్శులు దంపూరి భాస్కర్ యాదవ్, పుష్పావతి యాదవ్, బుల్లెట్ రమణ, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, టిడిపి నగర అధ్యక్షులు వట్టికుంట చిన్నబాబు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, టిడిపి తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు, 9వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ మునిశేఖర్ రాయల్, సుబ్రహ్మణ్యం, విశ్వనాథం, నాగరాజు, తులసి, హేమావతి, సూర్య కుమారి, మునిచంద్ర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హెల్మెట్ బరువు కాదు.. మీ బాధ్యత : ఎస్సై

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ బరువు అనుకోకుండా బాధ్యతగా భావించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ఎస్సై కె.నాగరాజు అన్నారు. మండలంలోని తల్వాయిపాడు అండర్ బ్రిడ్జి కింద ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ వాడకంపై సూచనలు సలహాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలలో వాహనదారులు అధిక సంఖ్యలో మృతి చెందుతున్నారన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలను నడపడం నేరమని దీనిని అతిక్రమిస్తే రూ.10వేల జరిమానా తప్పదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. అదేవిదంగా మండలంలోని స్థానిక



రెవిన్యూ కార్యాలయం నందు హెల్మెట్ అవగాహనపై స్థానిక తహసీల్దార్ సి. హెచ్ హరికృష్ణతో పాటు పాంప్లేట్ లు ప్రజలకు పంపిణి చేశారు.

# ప్రజల శ్రేయస్సు కోసమే ప్రభుత్వం ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ సామాన్యుల ప్రదక్షిణలకు చరమగీతం పాడాలన్న లక్ష్యంతోనే ప్రజాదర్బారు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం చిల్లకూరు మండల కార్యాలయం వద్ద ప్రజా దర్బారు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యయ ప్రయాసలకు ఒనర్చి ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరగడానికి చరమగీతం పాడాలని పార్టీ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే అన్ని నియో జకవర్గాల్లో ఎంఎల్ఏలు ప్రజా దర్బారులు సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ వైద్యశాలలు, అన్న క్యాంటీన్‌లు తదితర ప్రజలు ప్రభావితం అయ్యే వివిధశాఖల అధికారులతో నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అదేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ప్రజలు రెవెన్యూ సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారంపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై జవాబుదారితో వ్యవహరించాలన్నారు. కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సమా వేశంలో తెలుగుదేశం నాయకులు తానంకి నానాజి మండలపార్టీ అధ్యక్షుడు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, లైవ్‌స్టాక్ డైరెక్టర్ లీలావతి, ఎఎంసి డైరెక్టర్ సుప్రజ, పట్టాభిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మునిశేఖర్ గౌడ్, కోట సతీష్‌యాదవ్, ఉప్పూరు వెంకటేశ్వర్లు రెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, ఆడిటర్ రామచంద్రరావు, మండల బిసి సెల్ అధ్యక్షుడు మేకల కుమార్‌యాదవ్, రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, యశ్వంత్, వెంక టేశ్వర్లగౌడ్, నాయకు లు, కార్యకర్తలు, అధి కారులు సిబ్బంది పాల్గొన్నారు.



# వెంకటగిరి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరి పోలీస్‌స్టేషన్ ను శుక్రవారం సాయంత్రం తిరుపతి జిల్లా ఎస్పీ



ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లో కేసుల పురోగతి, సిబ్బంది విధినిర్వహణ, రికార్డుల నిర్వ హణ, స్టేషన్ శుభ్రత, భద్రత వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. ముఖ్యంగా శాంతి-భద్ర తల పరిరక్షణకు సంబంధించిన కేసులు, పెండింగ్ ఎఫ్ఐఆర్, పిటీ కేసులు, విచారణలో ఉన్న ఇతర కేసులపై అధికారుల నుండి పూర్తి వివరాలు అడిగి తెలుసుకుని, ప్రతి కేసును చట్టపరమైన నిష్పక్షపాత దిశలో వేగవంతంగా పురోగతి సాధించేలా అవసర మైన సూచనలు జారీ చేశారు. అలాగే బీట్ వ్యవస్థ, రాత్రి పహారా, మొబైల్ పెట్రోలింగ్, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ భద్రతా చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, స్టేషన్‌ను సందర్శించే ప్రజలకు సకాలంలో స్పందించే సేవలు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వ కంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించి వారి సమ స్యలను త్వరితగతిన పరిష్కరించేలా ప్రజా సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని కూడా సూచించారు. ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ రోడ్ సేఫ్టీపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. రోడ్డు ప్రమాదాలు చాలావరకు నిర్లక్ష్యం, వేగం, హెల్మెట్ వినియోగం లేకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని పేర్కొన్నారు. చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడుతుం దని గుర్తుచేస్తూ, హెల్మెట్‌ధారణ, సీట్‌బెల్ట్ విని యోగం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించ డం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్రమాదాలను తగ్గించడానికి పోలీసులు నిరంతరం కఠినమైన అమలు చర్యలు తీసుకుంటారని, ప్రజలు కూడా సహకరించాలని మీడియా ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేసుల దర్యాప్తులో నిస్వార్థం, క్రమశిక్షణ అత్యంత ముఖ్యం. ప్రజలకు చేరువగా ఉండే పోలీసింగ్‌ను ప్రతి అధికారి ఆచరిస్తేనే పోలీసుపై నమ్మకం పెరుగుతుంది అని స్టేషన్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో సర్కిల్ ఇన్స్పెక్టర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళను హత్య చేసిన వ్యక్తి అరెస్ట్

### హత్యకు సంబంధించిన ముఖ్యమైన సాక్ష్యాలను, బంగారం ద్విచక్రవాహనం, హ్యాండ్ కట్టర్

### కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో సంచలనం రేకెత్తించిన శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో



ఇటీవల చోటుచేసుకున్న మహిళ దారుణ హత్య కేసును ఛేదించారు తిరుపతి జిల్లా పోలీసులు నిందితుడైన సన్నిరెడ్డి రమేష్ రెడ్డి(42) తండ్రి యస్. రాధాకృష్ణా రెడ్డి, పుల్లారెడ్డి కండ్రిగ గ్రామం మృతురాలి పొలములో పనిచేస్తూ ఉండి అప్పుల బారిన పడి నందున దొంగతనం చేయాలనే ఉద్దేశంతో ముందే పథకం వేసుకుని, గత నెల 26 తేదీ రాత్రి హ్యాండ్ కట్టర్, దుస్తులు, ముఖానికి కట్టుకునే గుడ్డ కారం పొడి తీసుకుని మృతుల ఇంటిలోకి ప్రవేశించాడు. చెవిరెడ్డి మహాదేవరెడ్డి ఆయన భార్య జయమ్మ పై కత్తులతో దాడి చేశాడు ఆ దాడిలో జయమ్మ అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనపై శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చర్యలను వేగవంతంచేసి ముద్దాయిని పట్టుకోవడం జరిగింది. దీనికి సంబంధించి వివరాలను శు క్రవారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్ వెల్లడించారు,అక్కడ జరిగిన ప్రతిఘటనలో దంపతులపై కత్తితో దాడి చేసి, జయమ్మ చేతికి ఉన్న రెండు బంగారు గాజులు, బెడ్‌పై ఉన్న బంగారు చైన్, అలాగే ఫోన్‌ను దొంగిలించి అక్కడినుండి పారిపోయాడు దీనిపై కేసు దర్యాప్తును అడిషనల్ ఎస్పీ రవి మనోహరచారి వారి సూచనలతో, శ్రీకాళహస్తి ఎస్డిపిఓ నరసింహామూర్తి పర్యవేక్షణలో, టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక బృందం చేపట్టిందని ఈ బృందం సేకరించిన ఆధారాలు, సమాచారాల ఆధారంగా శుక్రవారం ఉదయం తడ-శ్రీకాళహస్తి మెయిన్ రోడ్డులోని తంగేళ్లపాలెం వద్ద అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు.నిందితుడి అరెస్టుతో పాటు రెండు బంగారు గాజులు, ఒక బంగారు చైన్, నేరానికి ఉపయోగించిన హ్యాండ్ కట్టర్, ప్రయాణించిన మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని నిందితుడిపై మరింత చట్టపరమైన చర్యలు తీసుకొని కోర్టుకు హాజరుపరుస్తున్నామని అన్నారు. ఈ కేసు ఛేదనలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి రూరల్ ఎస్సై, బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు.

## రొంపిచెర్ల ఎస్ఐగా మధుసూదన్



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల ఎస్ఐగా కె.మధుసూదన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ సుబ్బారెడ్డిని చిత్తూరు సీసీఎస్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. దీంతో కల్లూరులో పీఎస్ఐగా పనిచేస్తున్న మధుసూదన్‌ను రొంపిచెర్లకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు న్యాయం కోసం నేరుగా పోలీస్ స్టేషన్ ఆశ్రయించవచ్చన్నారు. మధ్యవర్తులను ఎవరు ఆశ్రయించ రాదన్నారు. న్యాయం అందరికీ సమానమైన అన్నారు. నేరం చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

## తీర ప్రాంత గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** సామాజిక స్పృహతో సామాజిక సేవే పరమావధిగా తీర ప్రాంత గ్రామాల పేదలకు వైద్య సేవలు అందించి,వైద్య ఆరోగ్య శాఖలో సూపర్వైజర్‌గా పనిచేసి సుపరిచితుడుగా పేరొందిన రఘురామయ్య సేవలు చిరస్మరణీయమని మానవ హక్కుల పరిరక్షణ, ఆర్టిఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ షేక్ జిలాని భాష పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తీరప్రాంత గ్రామాలు,వాకాడు మండలం తూపిలిపాళెం గిరిజనులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రఘురామయ్య 10వ వర్ధంతి సందర్భంగా జిలాని భాషా చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రఘురామయ్యతో తమకున్న అనుబంధాన్ని,ఈ ప్రాంతంలో ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వప్న, మురారి మధు,మస్తానయ్య,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో కార్యక్రమంపై పైశిక్షణ



**తవణంపల్లి మేజర్‌న్యూస్:** శుక్రవారం తవణంపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 21 వతారీకు జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల వైద్య అధికారులు డాక్టర్ టి. ప్రియాంక, డాక్టర్ మోహన వేలు , డాక్టర్ కేశవ నారాయణ, సీహెచ్ఓ జ్ఞాన శేఖర్, పీహెచ్ఎన్ జీవకళ, ఏసీడీఎస్ సూపర్వైజర్స్ జి.నాగరత్నం, పి. లావణ్య , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షులు రాజశేఖర్, గోపి, రెడ్డమ్మ ఆరోగ్య కార్యకర్త సుబ్రమణ్యం, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపకరణాలు బహూకరణ



**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు మండల పరిధి విందూరు జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను బహుకరించారు. శుక్రవారం పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజు తన తల్లి జ్ఞాపకార్థం ప్రధానోపాధ్యాయులు డివిఎస్ మల్లికార్జునరావు విద్యార్థులకు పెన్సిళ్ళు, పేనాలు అందజేశారు. విద్యార్థులకు పెన్సిళ్ళు, పెన్నులను బహుకరించినట్టు వెంకటేశ్వరరాజు చెప్పారు.

## కుప్పం బిఆర్ డి ఆస్పత్రిలో అరుదైన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స



**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బిఆర్‌డి ఆసుపత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో 75 ఏళ్ల వృద్ధురాలికి, 55 ఏళ్ల వ్యక్తికి అరుదైన మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను ఒకేరోజు విజయవంతంగా నిర్వహించినట్లు ఆస్పత్రి ఛైర్మన్ డా బిఆర్ సురేష్ బాబు పేర్కొన్నారు. వెంకటేష్ (55), చంద్రిక (75) మోకాలి సమస్యతో బాధపడేవారన్నారు. వీరికి జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్స్ డా రఫీక్, డా సతీష్, డా లోకేష్ గౌడల నేతృత్వంలో శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రోగులు ఆరోగ్యంగా కోలుకుంటున్నారన్నారు. కుప్పం పట్టణంలో అతి తక్కువధరకే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు అందుబాటులో తెచ్చామని డా? బిఆర్ సురేష్ బాబు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓ.టి సిబ్బంది ధనశేఖర్, చంద్ర, కార్తీక్, దివాకర్, రోహిత్ పాల్గొన్నారు.

## ఎస్‌వి. జూకు 15 టన్నుల మేత(ఎండు గడ్డి) విరాళం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** శుక్రవారం స్థానిక ఎస్.వి. జూలాజికల్ పార్క్‌కు జంతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గణనీయమైన ఎండు గడ్డి విరాళం అందింది.జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు టిటిడి బోర్డు సభ్యుడ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సుమారు 15 టన్నుల ఎండు గడ్డి జూ అధికారులకు అందజేశారు.ఈ విరాళం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్, శ్రీ శ్రీనివాస సేవా ట్రస్ట్ సంయుక్తంగా అందించడం విశేషం.రెండు లారీలలో ప్రత్యేకంగా సేకరించిన ఈ ఎండు గడ్డి..జూలో ఉన్న స్పాటెడ్ డీర్,బ్లాక్ బక్, బైసన్,హాగ్ డీర్, సాంబార్ డీర్,చౌసింగా, నీలగై సహా మొత్తం 285 శాకాహార జంతువుల పోషణకు ఉపయోగపడనుంది.ఈ మేతలో గణనీయమైన భాగం జూ పరిధిలోని 40 ఎకరాల హెర్బివోర్ సఫారీలో నివసించే జంతువులకు మద్దతు అందిస్తుంది.జంతు పోషణకు అవసరమైన వనరులను సమకూర్చడంలో ఈ విరాళం కీలకంగా మారిందని జూ యాజమాన్యం పేర్కొంది.అలాగే,జంతు సంక్షేమం కోసం ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలకు మరెందరో ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే నెలవల

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎ.వి.మురళి క్రిష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కారం చూపాలన్నదే ఆయన లక్ష్యమని అన్నారు. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ప్రతి మండలం లో ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను అర్జీ రూపంలో తీసుకుని ఆ సమస్యలను అధికారులు పరిష్కారం చేయాలని అన్నారు. ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి వారికి సహకరించాలని అన్నారు. ప్రజలను మీ.. చుట్టూ తిప్పుకుంటూ ప్రజలను ఇబ్బం దలకు గురి చేస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడమే ధ్యేయం గా ఉందని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇటు అభివృద్ధి అటు ప్రజా సంక్షేమంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజాదర్బార్ కి మొత్తం 47 అర్జీలు రావడం జరిగింది. ఇందులో రెవిన్యూకి సంబంధించి 18, యం పి.డి ఓ. 16, ఇతర శాఖలకు 13 వీటిని ఆయా శాఖల అధికారులకు అందించి వాటికి వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. అధికారులు ఎప్పుడు ప్రజలకు అందుబాటు లో ఉంటూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాళ్లూరుపేట తహసిల్దార్ పెల్లూరు గోపీ నాద్ రెడ్డి,తెలుగు దేశం పార్టీ సీని యర్ నాయకులు తిరు మూరు సుదాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఎ యమ్సి ఛైర్మెన్ ఆకుతోట రమేష్,సూళ్లూరుపేట రైతు సహకార సేవా సంఘం అధ్యక్షులు ఎ.జి.కిషోర్,డైరెక్టర్ దువ్వూరు మురళిరెడ్డి, వెంకట సుబ్బయ్య, సుబ్రమణ్యం, నాయుకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## వైస్‌ఎంపీపీగా శరవన ఏకగ్రీవ ఎన్నిక

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ పాలకవర్గం మొదటి వైస్‌ఎంపీపీగా పుదుకుప్పం గ్రామానికి చెందిన అంబాకం ఎంపీటీసీగా కొనసాగుతున్న శరవన ఎన్నికయ్యారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ ఎన్నికల కోసం సత్యవేడు ఆర్డబ్ల్యూఎస్ 2 డిఈ వెంకటరమణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఉదయం 11:30 గంటలకు ప్రత్యేక మండల సర్వసభ సమావేశం జరిగింది.ప్రస్తుతం పాలకవర్గంలో 14 మంది ఎంపీటీసీలుగానూ ఎంపీపీ ప్రతిమతో సహ ఎంపీటీసీలు రెండవ వైస్ ఎంపీపీ వెంకటరత్నం, బాలయ్యమోహన్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, నాగమ్మ, ఇంద్రాణి, సుధాకర్, శరవన తదితర 9 మంది ఎంపీటీసీలు సమావేశానికి హాజరయ్యారు. మిగిలిన ఐదుగురు ఎంపీటీసీలు గైరాజరయ్యారు. ఇందులో నలుగురు వైయస్ఆర్సీపీ పార్టీకి చెందినవారు కాగా ఒకరు టిడిపికి చెందినవారు ఉన్నారు. ఇంతకాలం మొదటి వైస్ ఎంపీపీ గా కొనసాగిన మదనంబేడు ఎంపిటిసి సరోజినీ ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ అధికారులు వైస్ ఎంపీపీ ఎన్నిక ప్రక్రియను చేపట్టి పూర్తి చేశారు. ఎన్నికల ప్రక్రియను వీడియో ద్వారా చిత్రీకరణ చేశారు.కాగా వైస్ ఎంపీపీ ఎన్నికల ప్రక్రియకు స్థానిక ఎస్సై రామస్వామి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ చేయించిన వారికి సన్మానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ప్రజలలో అవగాహన కలిగించి ప్రజలకు ఎక్కువగా ఉపయోగపడేందుకు ఇన్సూరెన్స్ చేసే విధంగా ప్రేరేపించిన చంద్రశేఖర్,లలితా దేవి దంపతులను ఏ.వి.ఎస్ రెసిడెన్సి నందు శుక్రవారం ఎస్.బి.ఐ లైఫ్ ఇన్సూరెన్స్ డి.అర్.యం భవాని శంకర్,బ్రాంచ్ మేనేజర్ యం.లాజర్ సీనియర్ టి.యం.డి సుబ్రమణ్యంలు కలిసి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణం లేని మనం నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేస్తున్నారు.మనకి మనము ఇన్సూరెన్స్ చేసే క్రమంలో అలసత్వం వహిస్తున్నామన్నారు. అలాంటి వారిని ఎస్.బి.ఐ సంస్థ ద్వారా ఇన్సూరెన్స్ చేయించే విధంగా దాని ప్రాముఖ్యత తెలియజేస్తూ అందరికంటే ప్రతిభ ఎక్కువగా చూపించిన చంద్రశేఖర్ దంపతులను సన్మానించారన్నారు. చంద్రశేఖర్ దంపతులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ అప్రత్రధాభావం కలిగి ఉన్నారని మనం బతికుండగానే ఇన్సూరెన్స్ మన చేతికి అందే విధంగా అనేక రకాల పాలసీలు ఉన్నాయనీ,ఇన్సూరెన్స్ లోనే పెట్టుబడిదారీ విధానంలో అనేక పాలసీలు ఉన్నాయని తెలిపారు. ఈ సన్మానంతో మరింత బాధ్యత మాపై పెరిగిందన్నారు.




## మండలంలో హృదయ ఆరోగ్య శిబిరం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** బొమ్మ సముద్రం ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గుండె సంబంధిత వ్యాధులపై ప్రత్యేక వైద్య శిబిరాన్ని డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. గ్రామ ప్రజల్లో పెరుగుతున్న హార్ట్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామాలు, పంచాయతీల నుండి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. వైద్య బృందం చెకప్‌లు, హార్ట్ రేట్ మానిటరింగ్, చెస్ట్ పెయిన్ ఎవాల్యుయేషన్, కొలెస్ట్రాల్ స్క్రీనింగ్ లాంటి పరీక్షలు చేసి, అనేక మందికి తక్షణ చికిత్స అందించారు. ప్రమాద సంకేతాలు కనిపించిన కొంతమంది రోగులను తరువాతి పరీక్షల కోసం రిఫర్ చేశారు. శిబిరంలో మాట్లాడుతూ డాక్టర్ రష్మిత "ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో గుండె సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చు. పొగ త్రాగడం, మద్యం, అధిక ఉప్పు, ఒత్తిడి ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి" అని ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలు, వృద్ధులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వారికి హృదయ ఆరోగ్యంపై సూచనలు, మందులు, డైట్ చార్ట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మసముద్రం మండల వైద్యాధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## పాప సముద్రంలో మహా కుంభాభిషేకం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని పాప సముద్రం గ్రామంలో 45 రోజుల కుంభాభిషేక మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ పాల్గొన్నారు. పాప సముద్రం గ్రామంలో భక్తిశ్రద్ధల నడుమ 45 రోజులపాటు సాగిన కుంభాభిషేక మహోత్సవం ఘనంగా ముగిసింది. గ్రామ దేవాలయ ప్రాంగణం పూలతో, దీపాలతో కళకళలాడగా, ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది. వేదపండితుల మంత్రోచ్చరణలు, హోమయజ్ఞాలు, శాంతిధారణలు ఆధ్యాత్మిక వాతావరణంతో ముంచెత్తాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వసంతాపురం సర్పంచ్‌తోపాటు పాప సముద్రం సర్పంచ్ చిట్టిబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీర్వచనమిస్తూ మాట్లాడుతూ,పాప సముద్రం గ్రామ ప్రజల ఐక్యతతో ఇంత పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం 45 రోజుల పాటు విజయవంతంగా జరగడం గర్వకారణం. దేవాలయ అభివృద్ధికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. గ్రామ పెద్దలు, ధర్మకర్తలు, మహిళా సంఘాలు, యువత పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వందలాది మంది భక్తులు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు

**తవణంపల్లి మేజర్‌న్యూస్:** ఐరాల మండల ఎంపీడీవో కార్యాలయంలో ఆ మండలానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్. ఈ కార్యక్రమంలో ఐరాల, తవణంపల్లి మండల అధ్యక్షులు హరిబాబు నాయుడు, వెంకటేష్ చౌదరి, కాణిపాకం ఆలయం బోర్డ్ చైర్మన్ మణినాయుడు, పూతలపట్టు పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరినాయుడు, జడ్పీటీసీ సుచిత్ర కన్నయ్యనాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ దేవజీ,సింగిల్ విండో అధ్యక్షులు శేషాద్రి నాయుడు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ సుధాకర్, కాణిపాకం బోర్డ్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, ఐరాల మండల ఎంపీడీవో, స్తానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ట్రెండ్స్ విద్యార్థి ఎంపిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మంగళం పరిధి లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల (మంగళం ట్రెండ్స్)లో 8వ తరగతి చదువుతున్న బి జస్వంత్ గత నెలలో కదిరిలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి ఖురాష్ పోటీలలో బంగారు పతకం సాధించి జాతీయ జట్టుకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కేశవులు నాయుడు తెలిపారు. ఉత్తరప్రదేశ్ వేదికగా ఈనెల 15 నుంచి 21 వరకు నిర్వహించే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి కురాష్ పోటీలలో పాల్గొనేందుకు బయలుదేరిన విద్యార్థిని ఆయన అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించి జిల్లాకు పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిడిలు సాంబశివరావు, సురేష్, రూపలత, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజా, భూమన అభినయ్ రెడ్డికి శివయ్య ప్రసాదాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆత్మీయ సమావేశం తిరుపతి ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో శుక్రవారం జోన్ - 4 అధ్యక్షులు భూమన్ అభినయ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు జిల్లాల యువజన అధ్యక్షులు యువజన విభాగ మండల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర యువజన అధ్యక్షులు జక్కంపూడి రాజా రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ భూమన్ అభినవ్ రెడ్డికి శ్రీకాళహస్తి నియోజవర్గం అధ్యక్షులు సురా వారి సురేష్ పట్టణ యువజన అధ్యక్షులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి వారిని కలంకారి వస్త్రముతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసన్నాంబికా సమేత శ్రీ వాయు లింగేశ్వర స్వామి తీర్థప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు యువజన విభాగ అధ్యక్షులు గరటారెడ్డి పుదురు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరీక్షలతో రైతులకు సత్ఫలితాలు, లాభదాయకం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా అవసరమైన మోతాదులో ఎరువులు వినియోగించి మంచి సత్ఫలితాలను పొందవచ్చని జిల్లా వనరుల కేంద్ర ం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సౌభాగ్య లక్ష్మి పేర్కొన్నారు. ఓజిలి మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం నాడు వారి పర్యటించి రైతులకు భూసార కార్డు పంపిణీ చేశారు. ప్రతి రైతు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవ కేంద్రాల భూసార పరీక్షకు పంపి వారి యొక్క భూసార పరీక్ష కార్డులను రైతు సేవ కేంద్రాల్లో పొందాలని సూచించారు. వచ్చిన ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడకం మరియు యాజమాన్య పద్ధతులను చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు గోపి నాయక్, ఓజిలి మండలం వ్యవసాయ అధికారి వరప్రసాద్ మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండలంలోని అడవినాథునికుంటకు చెందిన మహేంధర్‌రెడ్డి సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తా నని టి.వాసవి అనే మహిళ వద్ద రూ.4.87 లక్షలు తీసుకుని మోసగించాడని బాధితురాలు కథనం మేరకు శుక్రవారం
కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కెవి.రమణ తెలిపారు.

# ఎన్ఆర్ కళాశాలల అనుమతులు రద్దు చేయాలి

**- విద్యార్థి సంఘాల ఐక్యవేధిక డిమాండ్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చదువల ఒత్తిడిని భరించలేక ఎన్ఆర్ఐ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నారని, తక్షణం ఆ కళాశాల అనుమతులు రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నేతలు డిమాండ్ చేశారు. ఇటీవల ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి తల్లితో శుక్రవారం కళాశాల వద్ద పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాల నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ చదువుల ఒత్తిడి భరించలేకనే ఇటీవల కుప్పం ప్రాంతానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జశ్విన్ అనే విద్యార్థి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలస్యంగా బయట పడ్డ ఈ ఘటనకు సంబంధించి ఈనెల 10వ తేదీన కళాశాలలో అధ్యాపకుల బృందంలో ఒకరు కులం పేరుతో దూషించడంతో పాటు నువ్వు చనిపోతే కళాశాలకు ఒక రోజు సెలవు వస్తుందని అసభ్యంగా మాట్లాడటం దారుణమని మండిపడ్డారు. దీంతో ఆ విద్యార్థితి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాన్ని విద్యార్థి అత్మహత్య యాత్నానికి సంబంధించి వివరణ కోరగా కనీసం స్పందించలేదని మండి పడ్డారు. ఏమి చేసుకుంటోరో చేసుకోండి అనే దోరణిలో యాజమాన్యం వ్యవహరించిందన్నారు. విద్యార్థికి న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ఆ విద్యార్థి స్థానిక ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని మెరుగైన వైద్య సేవల ఖర్చు, విద్యార్థి ఫీజు కళాశల యాజమాన్యం భరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కళాశాల సీఈఓ జుపిటర్ ప్రసాద్ రావు, రమేష్ బాబులు విద్యార్థి సంఘాల చేపడుతున్న నిరసన వద్దకు చేరుకొని వారితో మాట్లాడి విద్యార్థికి అన్ని విధాల అండగా ఉంటామని హామీతో భరోసా ఇచ్చారు. దీంతో విద్యార్థి సంఘాల నేతలు తల్లి డిమాండ్ ను యాజమాన్యం స్వీకరిస్తూ లిఖితపూర్వకంగా లెటర్ ద్వారా హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాలు నేతలు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలోఎన్ ఎస్ యు ఐ, వై ఎస్ ఆర్ ఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్ఎల్ఎస్ఏ, ఏపీ విహెచ్ఎస్, బీడీఎస్, ఎం ఎస్ జె ఐక్య విద్యార్థి సంఘం నేతలు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, చంగల్ రెడ్డి, స్వరూప్ కుమార్, శివ బాలాజీ, ప్రవీణ్, ఉత్తరాది విజయ్, సుందర రాజు, తేజ, యుగంధర్, సుధాకర్, యశ్వంత్ రెడ్డి, గూడూరు రఫీ, ప్రదీప్, పునీత్, వినోద్, నితిన్, నీరజ్ రెడ్డి, వెంకట్ నాయక్, వరుణ్, కరుణాకర్, ముని పాల్గొన్నారు.

## ఘనంగా అహోబిలం పారవేట ఉత్సవం

**- భారతీయ నాగరికతకు ఉత్సవం ప్రతిబింబం**
**- జీవనస్రవంతిలో సంప్రదాయాలపై శాస్త్రీయ పరిశోధనలు**
**- విసి జీఎస్ఆర్ కృష్ణమూర్తి**



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం కేంద్ర సంస్కృతిక శాఖ, నంద్యాల చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో అహోబిలం పారువేట ఉత్సవం అనే అంశంపై సింపోజియం, చర్చాగోష్ఠి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వర్సిటీలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జీవనస్రవంతిలో నిక్షిప్తంగా ఉన్న ఉత్సవ సంప్రదాయాలపై విద్యాసంస్థలు శాస్త్రీయ దృష్టితో పరిశోధనలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. పారువేట వంటి ఉత్సవాలు భారతీయ నాగరికత యొక్క నిరంతర ప్రకాశాన్ని ప్రతిబింబిస్తాయని, పర్యవేక్షణ, పరిశోధన పత్రాల సేకరణ, సాంస్కృతిక ప్రచారం మరింత బలోపేతం కావాలని భావించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కడియం వెంకటనారాయణ రావు, సీడీఓఈ డైరెక్టర్ ప్రొఫెసర్ రంగనాథన్, డీన్ రజనీకాంత్ శుక్లా డాక్టర్ కేటీవీ రాఘవన్, కెబి.సేతు రామన్, డా.పిటిజి రంగ రామానుజచార్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంజీఎం విద్యాసంస్థలు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు ఎమ్మెల్యే బొజ్జలకు ఆహ్వానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని శ్రీకాళహస్తి ఎంజీఎం విద్యా సంస్థలు సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఎంజీఎం విద్యా సంస్థలు డైరెక్టర్ డాక్టర్ మయూర్ ఆహ్వానించారు. శ్రీకాళహస్తిలో ఎంజీఎం విద్యా సంస్థలు 2001వ సంవత్సరంలో బొజ్జల గోపాల కృష్ణారెడ్డి, నారా రామమూర్తి నాయుడు చేతులు ప్రారంభం చేయడం జరిగింది. ఎంజీఎం విద్యాసంస్థలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని నేడు సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న విషయం ఎంజీఎం విద్యా సంస్థలు డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి వివరించారు. అనంతరం ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంనకు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుమారుడు స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షతన ముఖ్యఅతిథిగా దగ్గుబాటి పురందేశ్వరి అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణ శాఖ మంత్రి రాజానగరం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మా నాన్న బొజ్జల గోపాల కృష్ణారెడ్డి చేతులు మీదుగా ప్రారంబించబడ్డ ఎంజీఎం విద్యా సంస్థలు సిల్వర్ జూబిలీ వేడుకలకు తాను తప్పక హాజరువుతానని ఎంజీఎం డైరెక్టర్‌కు తెలిపారు.



## ప్రజలు ఆరోగ్యం పై అవగానా పెంచడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం : కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** జిల్లా లోని ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధారాణి తో పాటు స్టార్ ఎన్ సి డి టీం, ప్రోగ్రాం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్" అవగాహన బ్యానర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ హెల్త్ మిషన్ నందు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ భద్రపరచడం, టెలి మెడిసిన్ ద్వారా ఆన్లైన్ నందు ఆరోగ్య సేవలు అందించుట. క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. స్రీ , పురుషుల్లో ఆసంక్రమణ వ్యాధులైన మధుమేహం ,రక్తపోటు, పక్షవాతం, క్యాన్సర్ వ్యాధులు అవగాహనలో 18 సంవత్సరముల పైబడిన వారిలో ఇంటింటా పరీక్షలు జరిపి సకాలంలో త్వరితగతిన వ్యాధులు గుర్తించి నివారణ చర్యలు , చేసినచో మరణాల శాతాన్ని నివారించవచ్చు అన్నారు. ఈ అసంక్రమణ వ్యాధులకు చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, వాటి నివారణలో ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులు వాడకుండా ఉండటం, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను మాత్రమే భుజించటం, జీవనశైలి మార్పుతో నడక ,యోగ, ధ్యానం లాంటి వాటితో ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. పై విషయాలపై ప్రతి ఒక్కరు ముందుగా తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్వో వెంకట ప్రసాద్, డాక్టర్ హనుమంతరావు, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ గిరి,ఏపీడమాలజిస్ట్ శ్రీవాణి,స్టార్ ఎన్సిడి అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## కోట రవీంద్ర రెడ్డికి నేదురుమల్లి ఘన నివాళి

**కోట, మేజర్‌న్యూస్:** ఎన్.బి.కె.ఆర్ అగ్రికల్చర్ కళాశా లలో ఎస్టేట్ మేనేజర్‌గా పనిచేస్తున్న కోట రవీంద్ర రెడ్డి అస్తమయం చెందడంతో విషయం తెలుసుకున్న ఎన్ బికెఆర్ విద్యాసంస్థల అధినేత వైఎస్సార్ సీపీ వెంక టగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ కుమార్ రెడ్డి విద్యానగర్‌లోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీ రింగ్ కళాశాల స్టాఫ్ క్వార్టర్స్ లో కోట రవీంద్ర రెడ్డి భౌతికాయన్ని సందర్శించి నివాళులర్పించారు.



# రోడ్డు ప్రమాదాల నివారణే -మా లక్ష్యం తిరుపతి జిల్లా పోలీస్ శాఖ

**చిన్న జాగ్రత్త - పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుంది**

**మా లక్ష్యం జరిమానాలు విధించడం కాదు - ప్రమాదాలు నివారించడం**

**రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసు శాఖకు సహకరించండి**

**హెల్మెట్ మా భద్రత కోసం కాదు -మీకు మీకుటుంబ సభ్యుల కోసం**

**తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇటీవలి కాలంలో తిరుపతి జిల్లా పరిధిలో జరిగిన రోడ్డుప్రమాదాలను విశ్లేషించినప్పుడు, ద్విచక్రవాహన దారులు ఎక్కువగా గాయపడడం లేదా మరణించడం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని, తిరుపతిజిల్లా పోలీసుశాఖ గత 15 రోజులుగా మూడంచెల ప్రత్యేక చర్యల ప్రణాళిక ను అమల్లోకి తీసుకువచ్చింది. అవగాహన కార్యక్రమాలు ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, ప్రమాదాల నివారణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాము. స్కూళ్లు, కళాశాలలు, ఫ్యాక్టరీలు, టోల్ గేట్లు పెట్రోల్ బంకుల వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. అడ్డదారుల్లో ప్రయాణించడం వలన కలిగే ప్రాణాపాయ పరిస్థితులపై విభిన్న స్థాయిలో చైతన్యం కల్పించడం జరుగుతోంది. మౌలికవసతుల మెరుగుదల కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన తగు ప్రణాళికలు రూపొందించబడినాయి. ప్రతి పోలీస్ స్టేషన్, సబ్-డివిజన్ పరిధిలో ట్రాన్స్పోర్ట్ శాఖ, నేషనల్‌హైవే, స్టేట్‌హైవే అధికారులు ఇతర శాఖలతో కలిసి ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, అవసరమైన జాగ్రతలు తీసుకుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్య ప్రదేశాలలో రోడ్డు భద్రతాసూచికలు ఏర్పాటు చేస్తున్నాము. చట్టపరమైన చర్యలు డిసెంబర్ 15వ తేదీ నుంచి తిరుపతి జిల్లా పరిధిలో నో హెల్మెట్ – నో పెట్రోల్ నిబంధన కఠినంగా అమలులోకి వస్తుంది. హెల్మెట్ ధరించకుండా ప్రయాణించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ఇటీవల జరిగిన ప్రమాదాల పరిశీలనలో అడ్డ దారులద్వారా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగుతున్నట్లు స్పష్టమైంది. కాబట్టి అడ్డదారులలో ప్రయాణించే వాహనదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రాణాలకు మించినది ఏదీ లేదు. చిన్న జాగ్రత్త, ఒక హెల్మెట్ – ఒక కుటుంబాన్ని కాపాడగలదు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

**రూ.3లక్షల జరిమానా... తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ రూ. 3లక్షలు జరిమానా వేశారు ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠినచర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా



సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 05/2017 కేసులో ఇద్దరు ముద్దాయిలు తిరుపతి జిల్లా కరకంబాడీ బీటు పరిధిలో అరెస్టయ్యారు. వీరు తమిళనాడు, తిరువన్నామలై జిల్లా కు చెందిన వెల్లయ్యన్ శివాజీ, మోహన్ శంకర్ , కాగా వీరి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ. శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు.

# పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ పోస్టర్లు ఆవిష్కరణ




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 22, 23 రెండు రోజులపాటు జరిగే ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్‌కు శాప్ చైర్మన్ రవినాయుడును పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం శాప్ చైర్మన్ ను ఆయన కార్యాలయంలో ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ స్టాఫ్ గౌరీ శంకర్, హరీష్ బాబు, కోటేశ్వరరావు, చంద్రశేఖర్ మర్యాదపూర్వంగా కలిసి స్పోర్ట్స్ మీట్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్, పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు.

# శివజ్యోతి నగర్, పరిసర కాలనీల్లో సమస్యల తిష్ట

**మన్నూరు సుగుణకు వినతిపత్రాలు సమర్పించిన శివజ్యోతి నగర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగర పరిధిలో వేగంగా విస్తరిస్తున్న శివజ్యోతినగర్ పరిసర కాలనీల్లో ప్రజలకు అనేక మౌలిక సదుపాయాలు లేవని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు, తిరుపతి శివజ్యోతి నగర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ (రిజి. నెం.163/2020) ప్రతినిధుల బృందం శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ మన్నూరు సుగుణమ్మకు ఆమె నివాసంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కలిసి, పలు అత్యవసర ప్రజా సమస్యలపై వినతిపత్రాలను సమర్పించారు. శివజ్యోతినగర్, జీవకోణ, భూపాల్‌నగర్, రాజీవ్‌నగర్, క్రాంతినగర్ వంటిప్రాంతాల్లో వసతి విస్తరించినా, మౌలిక వసతుల అభివృద్ధి చాలా వెనకబడిపోయిందని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలు గత పదేళ్లలో తిరుపతి నగరానికి





వేగంగా కలిసిపోయినా, రోడ్లు, నీటి వనరులు, డ్రైనేజీ వంటి అవసరమైన సౌకర్యాలను ప్రజలు ఇంకా ఆశించిన స్థాయిలో పొందలేకపోతున్నారని వారు వివరించారు.

**శాశ్వత రహదారి-అత్యవసరం, ఆలస్యం ప్రజలకు ఇబ్బందులు...** ఈ ప్రాంతాలు తిరుపతి నగర కేంద్రానికి కేవలం కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, ప్రధాన రహదారులకు నేరుగా కలుపుతున్న శాశ్వత రహదారులు లేకపోవడం పెద్ద సమస్యగా నిలిచిందని ప్రతినిధులు చెపుతున్నారు. పది అడుగుల వెడల్పులో ఉన్న చిన్న చిన్న గదుల్లాంటి వీధుల్లో ప్రతిరోజు వందలమంది ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణించే పరిస్థితి ఉందని, అత్యవసర వైద్యసాయానికి వచ్చే అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు, స్కూల్‌బస్సులు లోపలికి రాలేక ప్రజలు ప్రమాదంలో పడుతున్నారని వివరించారు. ప్రత్యేకించి వర్షాకాలంలో ఈ చిన్నరహదారులు మరింత దెబ్బతిని, పలు సార్లు వాహనాలు చిక్కుకునే పరిస్థితులు ఏర్పడి, ప్రజలు గంటలతరబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రతినిధులు ఈ నేపథ్యంలో కనీసం 40అడుగుల వెడల్పుతో శాశ్వత రహదారిని ప్రాంతాలకు అనుసంధానించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

**వర్షపు నీటి పరిరక్షణ లేకపోవడం – వేసవికాలంలో తీవ్రమైన నీటి సమస్య...** తిరుపతి నగరంలో నీటి కొరత పెరుగుతున్న నేపథ్యంలో వర్షపు నీటి సంరక్షణ ఎంతో కీలకమని పేర్కొంటూ, కపిలతీర్థం ప్రాంతంలో మున్సిపాలిటీ నిర్మించిన కాంక్రీటు గోడల వల్ల వర్షపు నీరు భూగర్భజలాలకు చేరకుండా నేరుగా అక్కారాంపల్లి చెరువుకు వెళ్లి వృథా అవుతోందని తెలిపారు. ఇది భూగర్భజలాలు రీఛార్జ్ కాకపోవడానికి ప్రధాన కారణమై, వేసవిలో శివజ్యోతినగర్, అయ్యప్పకాలనీ, జీవకోన ప్రాంతాల్లో ఉన్న బోర్లు పూర్తిగా ఎండిపోతున్నాయని చెప్పారు. అనేక కుటుంబాలు రోజూ రెండు నుంచి మూడు కిలోమీటర్లు నడిచి నీటిని తెచ్చే పరిస్థితులూ ఉన్నాయని ఉదాహరణలు చెప్పారు. వర్షపు నీటిని స్థానికంగా నిల్వచేసే విధంగా కపిలతీర్థం ఫారెస్టులో ఉన్న చిన్నగుంటను పెద్ద చెరువుగా అభివృద్ధి చేయడం, కపిల వాగు నీటిని 500 మీటర్ల కాలువ ద్వారా ఆ చెరువులోకి మళ్లించడమే శాశ్వత పరిష్కారమని ప్రతినిధులు సూచించారు.

**పాత రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి – రాత్రిపూట ప్రమాదాలు పెరుగుతున్నాయి**

జన్మభూమి పథకంలో 1998–1999 మధ్య కాలంలో నిర్మించిన రహదారులు దశాబ్దాలుగా నిర్వహణ లేక పూర్తిగా ధ్వంసమైపోయాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రిపూట కాంతి లేకపోవడం, రోడ్డు గుంతలు లోతుగా ఉండడం వల్ల పలువురు వృద్ధులు, పిల్లలు ప్రమాదాలు ఎదుర్కొన్న ఉదాహరణలు కూడా వివరించారు. కావున ఈ రహదారులను వెంటనే మరమ్మతు చేసి మౌలిక మౌలిక సదుపాయాలను పునరుద్ధరించాలని కోరారు. అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని సుగుణమ్మ హామీ ఇచ్చారు. ఈ విషయాలను తగిన అధికారులకు తెలియజేసి సాధ్యమైన అన్ని చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివజ్యోతినగర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు జనరల్ సెక్రటరీ వి.వెంకటరమణ వైస్‌ప్రెసిడెంట్ పి.లోకనాథం, జాయింట్ సెక్రటరీ: డి.సుధర్శన్ వర్మ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు:ఆర్. అనూరాధ, కె.దక్షాయణి, వి.గోవర్ధన నాయుడు, ఎస్. వాసు ఆచారి, ఎస్.కిషోర్, వై.మునిచంద్రరెడ్డి, డి. చంద్రశేఖర్ రెడ్డి, ఎం.శణ్ముగం, డి.శివరెడ్డి,ఎస్. మునిరాజ, పి.పవన్, బీ.వాసు, విజయ, రామచంద్రయ్య, చంద్రశేఖర్ రాజు.







## వృద్ధ మహిళలను చలి నుండి రక్షించడానికి సహాయ వస్తువుల పంపిణీ

**తవణంపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలలో డైరెక్టర్ పాల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధ మహిళలను చలి నుండి రక్షించడానికి సహాయ వస్తువుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ప్రెసిడెంట్ మురుగేష్ సుచి అసోసియేషన్ డైరెక్టర్ గ్లోరీ విజయ్ కుమార్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అసీం కతుంబి పాల్గొని మాట్లాడుతూ వృద్ధ మహిళలకు 65 సంవత్సరాల పైబడిన వారికి చలికాలంలో సహాయంగా చాప, దుప్పటి, చీర, ఇతరుల వస్తువులతో భోజన సౌకర్యాలు రవాణా సౌకర్యాలు కల్పించడం పేద వృద్ధులకు సూచి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, సుచి సంస్థ అధినేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృద్ధులు మాట్లాడుతూ చలికాలంలో చాప దుప్పటి చీర ఇతర వస్తువులు ఇచ్చినందుకు సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుచి సంస్థ కోశాధికారి చంద్రకళ, కమిటీ సభ్యులు రవి, సుచి సిబ్బందులు శాంసన్, ఆనంద్ కుమార్, ధనలక్ష్మి, శశి కుమార్, జాకప్, వరదరాజులు, జాన్సన్, డి చిన్నయ్య, యోహాన్, వృద్ధులు పాల్గొన్నారు.

## 100 రోజుల ఎస్ఎస్‌సీ యాక్షన్ ప్లాన్‌పై శిక్షణ



**తవణంపల్లి మేజర్‌న్యూస్:** మండలం ప్రత్యేక అధికారి వెంకటేశ్వరి "100 రోజుల ఎస్‌ఎస్‌సీ యాక్షన్ ప్లాన్" లో భాగంగా మండలంలోని జడ్పీహెచ్ఎస్ బాలురుల అరగొండ, జడ్పీహెచ్ఎస్ తవణంపల్లి పాఠశాలలను సందర్శించి "100 రోజుల ఎస్ఎస్‌సీ యాక్షన్ ప్లాన్" సంబంధించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో చర్చించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న అందరు ఉపాధ్యాయులతో "జీఎఫ్ఎల్ఎన్ 75రోజుల కార్యక్రమం సంబంధించి ఎంఈఓ-1 పి. హేమలత, ఎంఈఓ-2 ఏ.మోహన్‌రెడ్డి జీఎఫ్ఎల్ఎన్ 75 రోజుల కార్యక్రమంపై ఉపాధ్యాయులకు శుక్రవారం తేది ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు.



## 14 న ఉచిత కంటి వైద్య శిబిరం

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలయందు ఈ నెల 14 తేదీన ఉచిత కంటివైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆరోగ్య సేవ సంస్థ నిర్వాహకులు శ్రీనివాసులు తెలిపారు.ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటలవరకు చికిత్స చేయబడునని తెపినారు. శంకర్ నేత్రాలయ, చెన్నై వారి సహకారం తో నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## తిరుపతి కలెక్టరేట్ వద్ద అంగన్వాడీ కార్యకర్తల భారీ ఆందోళన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు శుక్రవారం ఆందోళనకు దిగారు. తిరుపతి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అంగన్వాడీ ఉద్యోగులు, కార్యకర్తలు తిరుపతి కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. తమకు అందుతున్న వేతనాలు సరిపోవడం లేదని ప్రభుత్వం వెంటనే జీతాలు పెంచాలని.. అర్హులైన వారికి అంగన్వాడీ కార్యకర్తలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సిబ్బంది ధర్నాకు వెళ్లడంతో జిల్లా లో పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి.

# మెడికల్ కళాశాలలపై వైసిపి తప్పుడు ప్రచారం మానుకోవాలి

- కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ మంచి జబర్దస్త్ షోలు చేస్తున్నారు.
- అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో హంద్రీనీవా పనులను పూర్తి చేసిన ఘనత సీఎం చంద్రబాబుది.
- రాబోయే 2 ఏళ్లల్లో కుప్పం నియోజకవర్గంలో 30 వేల ఉద్యోగాలు.
- 63 వేల మందా.. 63 మంది.. కూడా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారా?.
- ఉనికిని కాపాడుకునేందుకే వైసీపీ నేతలు సంతకాల సేకరణ.
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్ న్యూస్:** మెడికల్ కళాశాలలపై వైసిపి తప్పుడు ప్రచారం మానుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు.కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,రెస్కో చైర్మన్ ప్రతాప్, టిటిడి బోర్డు మెంబర్ శాంతారాంలు మాట్లాడుతూ కుప్పంలో ఎక్కడా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ చేపట్టలేదని..కుప్పంలో ఎమ్మెల్సీ భరత్ మంచి జబర్దస్త్ షోలు చేస్తున్నారని విమర్శించారు.కుప్పం నియోజకవర్గంలో 63 వేల మంది సంతకాలు పెట్టారని ఎమ్మెల్సీ భరత్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ లో చేస్తున్నారు అన్నారు. 2024 ముందు కుప్పంలో చేపట్టిన అభివృద్ధి పనులకన్నా 2025 నుండి కుప్పంలో అనేక అభివృద్ధి పనులు పరుగులు పెడుతోంది అన్నారు.కుప్పం నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపుతాం అన్నారు.అధికారంలోకి వచ్చి 15 నెలల్లో హంద్రీనీవా పనులను పూర్తి చేసిన ఘనత సీఎం చంద్రబాబుది అన్నారు. రాబోయే 2 ఏళ్లలో కుప్పం నియోజకవర్గంలో 30 వేల నుంచి 40 వేల ఉద్యోగాలు రానున్నాయి అని చెప్పారు.గత 5 ఏళ్లలో కుప్పం నియోజకవర్గంలో విచ్చలవిడిగా గ్రానైట్ అక్రమ రవాణా జరిగాయి అని అన్నారు. 11 ఆలయాలకు అభివృద్ధికి 54 కోట్లను సీఎం చంద్రబాబు కేటాయించారు.ఆలయ అభివృద్ధి పనులు వేగంగా జరగాలని స్థానికంగా ఉంటున్న క్వారీల్లో గ్రానైట్ ను తీసుకుంటున్నారు అని చెప్పారు.ఎవరైనా ఆలయాల అభివృద్ధి పేరుతో అక్రమంగా గ్రానైట్ తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఇప్పటికైనా వైసీపీ నేతలు అవస్తవాలు మానుకోవాలని హెచ్చరించారు. రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ 63 వేల మంది కాదు కేవలం 63 మంది కూడా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారా? అని ప్రశ్నించారు.గత వైసిపి హయాంలో హంద్రీనీవా పై ఎందుకు సంతకాల సేకరణ చేపట్టలేదు.. అని ప్రశ్నించారు.కుప్పం రెస్కోలో గత వైసిపి హయాంలో డబ్బులు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చారని విమర్శించారు. ఉనికిని కాపాడుకునేందుకే వైసీపీ నేతలు సంతకాల సేకరణ చేపట్టారు అన్నారు.టిటిడి బోర్డు మెంబర్ శాంతారాం మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ పై బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్సీ భరత్ కు టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం సవాల్ విసిరారు.కుప్పంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కుప్పంలో 63 సంతకాలు పెట్టారని రుజువు చేస్తే టిటిడి బోర్డుకు రాజీనామా చేస్తానని రుజువు చేయకపోతే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తావా?? అని సవాల్ విసిరారు.సీఎం చంద్రబాబు పై నోటికి వచ్చినట్లు మాట్లాడితే కుప్పంలో అడుగు పెట్టకుండా చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారాం, రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్,కుప్పం మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డిని కలిసిన వైఎస్ఆర్ టీచర్స్, ఉద్యోగ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు

**పలమనేరు మేజర్ న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా వై ఎస్ ఆర్ టీచర్స్



ఫెడరేషన్ అధ్యక్షులు సోమచంద్రారెడ్డి, ఉద్యోగ పెన్షనర్ ల జిల్లా అధ్యక్షులు నాగభూషణం, పలమనేరు నియోజకవర్గం వై ఎస్ ఆర్ టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు గోవిందరెడ్డి లు శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని వారి నివాసం తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిని శాలువాలతో సన్మానించి పూల బొకేలు అందించారు. ఇటీవల ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీరి నియామకాలపై ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.దీంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని నేరుగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ......విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు మేలు కలిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మధు వాణీ కళాశాల ల కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి, ఉపన్యాసకులు జయపాల్ రెడ్డి, పుంగనూరు మోహన్ రెడ్డి లు ఉన్నారు.

## మేము సైతం... జెఎసి పోరాటంలోకి కదిలివచ్చిన దివ్యాంగులు

**గూడూరు మేజర్ న్యూస్ :** గూడూరును జిల్లా చేసేంత వరకూ పోరాటం కొనసాగిస్తున్న జెఎసి దీక్షలకు విశాల్యమైన మద్దతు లభిస్తోంది. 6వ రోజు దీక్షలో కూర్చున్న జెఎసి నాయకులకు సంఘీభావంగా పట్టణ దివ్యాంగులు, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసి నాయకులు దీక్షలో కుర్చున్నారు. మేము సైతం పోరాటంలో భాగస్వాములవుతామని గూడూరు పట్టణ దివ్యాంగుల నాయకులు పేర్కొన్నారు. దివ్యాంగులు దీక్షలో కూర్చుని అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. గూడూరును జిల్లా చేసుకునేంత వరకూ తమ వంతు సహకారం అందిస్తామని నినదించారు. ఈ సందర్భంగా గూడూరును జిల్లా చేసేంత వరకూ జేఏసీ పోరాటం ఆగదని ఉమ్మడి ఐక్య కార్యాచరణ సెంట్రల్ కమిటీ కన్వీనర్ దశరథ రామిరెడ్డి అన్నారు. దీక్షల్లో కూర్చున్న దివ్యాంగులు, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిపి పోలయ్య రెడ్ సంస్థ అధ్యక్షులు జానా సుధీర్ ఐఎఫ్టియూ జిల్లా నాయకులు కే. చెంగల్ రావు, ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. అనిల్, కళాశాలల కన్వీనర్ శంకర్ రెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్, లేబాకు సుబ్బయ్య, గోను జయరామయ్య ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు శివరామి రెడ్డి, ఎస్కెఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ లక్ష్మీ నారాయణ, మీడియా ప్రతినిధులు సుబహాన్, మెదురు శ్రీనివాసాచారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మునవ్వర్, జేఏసీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# దివ్యాంగ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరం






**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** దివ్యాంగ విద్యార్థుల కు చదువు తో పాటు క్రీడలలో కూడా ప్రోత్స హించాలనే సంకల్పంతో పారా ఒలంపిక్ క్రీడా పోటీలు జిల్లా స్థాయిలో సమగ్ర శిక్షా ఆధ్వర్యం లో ఒక్కరోజు మెసానికల్ గ్రౌండ్ నందు శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహించారు. సమగ్ర శిక్షా ఏపీసి మద్దిపట్ల వ వెంకట రమణ , జిల్లా విద్యాశాఖాధికారి రాజేంద్ర ప్రసాద్ జిల్లా స్పోర్ట్స్ డెవలప్ మెంట్ ,ఆఫీసర్ ఉదయ బాష్కర్ జెండా ఊపి ప్రారం భించారు. ఇందులో అండర్ 17 అండర్ 20 విభాగాలలో 100 మీటర్లు 200 మీటర్లు 400 మీటర్లు 1500 మీటర్లు పరుగు పందెం ,జావలిన్ త్రో, షాట్ పుట్, హై జంప్, లాంగ్ జంప్ నందు పోటీలు న నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ బడిలో చదివే అందరూ దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు పోటీలలో పాల్గొని ఆత్మస్థైర్యం పెంపొందించి వారిలో ఆత్మస్థైర్యాన్ని ఇనుమడింపచేసేలా చర్యలు చేపట్టడమే లక్ష్యమన్నారు.

సమగ్ర శిక్ష ఏపీ మద్దిపట్ల వెంకటరమణ మాట్లాడుతూ ఇతర పిల్లలతో పాటు క్రీడలను పోటీపడాలని సూచించారు. జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో కూడా బహు మతులు పొందాలని తెలియ జేశారు. ఉదయ్ భాస్కర్ అనేక మంది దివ్యాంగ పిల్లలను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించి పారా ఒలంపిక్ క్రీడలో పాల్గొనేటట్లు చేసినందుకు వారిని అభినందించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి పథకాలు మెమౌంటో బహుమతులు అందజేశారు.

## నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు నోటీసులు ఇవ్వండి

**బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. పై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించండి.. కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాల కు నోటీసులు ఇచ్చి, బి.పీ.ఎస్., ఎల్.ఆర్. ఎస్. చేసుకోవడం వలన కలిగే ప్రయోజ నాలపై భవన యజమానులకు మరింతగా అవగాహన కల్పించాలని కమిషనర్ ఎన్. మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారు లను ఆదేశించారు. బి.పీ.ఎస్., ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరి ష్కారం తదితర అంశాలపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ఎల్.టి.పీ. ల (లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్) తో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగ రంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను సవరించు కోవడానికి ఇచ్చిన బి.పీ.ఎస్., ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు తక్కువగా వస్తున్నాయని తెలిపారు. బిపిఎస్ వలన కలిగే ప్రయోజనాలను ఎల్.టి.పీ.లు భవన యజమానులకు తెలపాలని అన్నారు. భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు మీ నుండే వస్తాయి కాబట్టి ఎల్.టి.పీ. దరఖాస్తు ఎక్కువ వచ్చేలా చూడాలని తెలిపారు. ఎవరైనా అదనపు అంతస్థులు నిర్మించదలిస్తే టిడిఆర్ బాండ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆగష్టు 31 తరువాత అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిపీ ఖాన్, ఏసీపీ లు మూర్తి, పార్వతి ప్రియ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, టీపీవో లు మధు, వంశి, సంతోష్, ఎల్.టి.పీ. లు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తాం: ఎస్ఐ మధుసూదన్

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని ఎస్ఐ మధుసూదన్ తెలిపారు. బస్టాండ్ సర్కిల్ లో డ్రోన్ కెమెరాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని డ్రోన్ నిఘా ఉంచుతున్నామని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధమన్నారు. గ్రామాల్లో పేకాట, కోడిపందేలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. డ్రోన్ తో గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచుతామని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నదన్నారు. గానుగచింత, మోటుమల్లెల, పెద్దమల్లెల, చెంచమరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. అనుమానిత ప్రదేశాలలో డ్రోన్ నిఘా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలు దీనిని దృష్టిలో ఉంచుకొని జూదానికి దూరంగా ఉండాలన్నారు. పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో దొంగతనాలను నివారించేందుకు కూడా డ్రోన్ నిఘా ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు ఏలుమలై రెడ్డి, చంద్రశేఖర్, కానిస్టేబుల్ కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 66వ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవం




**నగరి మేజర్ న్యూస్** నగరి ఎం పి డి ఓ కార్యాలయం ఆవరణలో 66వ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవ నగరి దివ్యాంగుల యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 66వ విభిన్న ప్రతిభావంతుల వారోత్సవ కార్యక్ర మాలలో దివ్యాంగుల సమస్యల పై ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ సమ స్యను నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని నగరి డిటి మేఘావ రణం గారు తెలియజేశారు తులసి ట్రావెల్స్ వాళ్ళ తరఫు నుంచి వినికి డి మిషన్ మాంగాడు గ్రామం ధనవేల్ తడుకుపేటకు చెందిన ప్రసాద్ వినికిడిచిన అందించడం జరిగింది , ఈ కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, స్వచ్ఛంద సేవకులు మనీ,రాజా తులసిరామ్, మదినబాయ్ దివ్యాంగుల సంఘం నాయకులు కేశవన్ శ్రీధర్ ధాము వినోద్ కుమారస్వామి ఎలుమలై ప్రసాద్ , తదితరులు సన్మానం చేయడం జరిగినది.

# క్యాన్సర్‌పై పోరాటానికి తుడా శ్రీకారం

**త్వరలో ప్రజల కోసం అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమాలు**
**ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ,టాటా ట్రస్ట్‌ను అభినందించిన తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతిలోని తుడా కార్యాలయంలో శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో తుడా సిబ్బందికి క్యాన్సర్ అవగాహన ఆరోగ్య పరీక్షల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ డైరెక్టర్ డా. పి. ప్రణీత్ మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ఆధునిక సాంకేతికతతో ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రజారోగ్య పరిరక్షణలో అవగాహన మరియు ముందస్తు పరీక్షలు కీలకమని ఆయన పేర్కొన్నారు. టాటా ట్రస్ట్ క్యాన్సర్ బాధితులకు అందుబాటు ధరల్లో వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి , ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ టాటా ట్రస్ట్ అందిస్తున్న సేవలను అభినందిస్తూ, తుడా సిబ్బంది సంక్షేమంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణను కూడా తుడా ముఖ్య లక్ష్యంగా తీసుకుంటుందని, ఇలాంటి క్యాన్సర్ అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమాలను త్వరలో సాధారణ ప్రజలకు కూడా విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి డా. ఎన్.వి. శ్రీకాంత్ బాబుతో పాటు ఇతర తుడా అధికారులు పాల్గొన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ క్యాన్సర్ ఆసుపత్రి బృందం నుంచి డా. వెంకయ్య, పి.వి. హేమంత్ కుమార్, రమేష్, వినిత, లిజిత, రెడ్డీ సునిత, అర్చన తుడా సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం తుడా సిబ్బందికి ఆరోగ్య జాగ్రత్తలు, ముందస్తు పరీక్షల ప్రాముఖ్యతపై మంచి అవగాహన కల్పించింది.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

**- క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అల్లూరి జిల్లాలో జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదంలో చిత్తూరు వాసు లు మృతి చెందడంపై ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం చిత్తూరు గిరింపేట మరాఠి వీధిలోని మృతుల నివాసాల వద్దకు వెళ్లి బంధువులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో తెదేపా పార్టీ కార్యకర్త నాగేశ్వరరావు మృతి చెందడం బాధాకరమన్నారు. నగరానికి చెందిన మరో మహిళ శశికళ మృతి చెందిందని, వారి అబ్బాయి అమెరికాలో ఉండగా సమాచారం అందించామని వివరించారు. ప్రమాద ఘటన గాయపడిన వారి అవసరాలు, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

**- ఓజిలి ఏఈ అనిల్ కుమార్**

**ఓజిలి, మేజర్ న్యూస్** ఓజిలి మండలంలోని కురుగొండ, ఆర్మీనిపాడు, వజ్జావారిపాలెం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం నాడు మరమ్మత్తులు కారణంగా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేయ బడుతుందని ఓజిలి విద్యుత్ శాఖ ఏఈ అనిల్ కుమార్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలియ జేశారు. దీనిని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## ఎఐటియుసి సిఐటియు ఐఎఫ్టియు మూడు కార్మిక సంఘాలు కలిసి ధర్నా

**నగరి, మేజర్ న్యూస్** నగరి నియోజకవర్గం అంగన్వాడి కార్మిక సమస్యల పైన చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఎఐటియుసి సిఐటియు ఐఎఫ్టియు మూడు కార్మిక సంఘాలు కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది పాల్గొన్న జిల్లా నాయకత్వం మరియు అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో

# ధనుర్మాసం ప్రారంభం

### ఉత్సవాలు సమయాలలో మార్పులు - ఈఓటి బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం నుండి15/01/2026 గురువారం వరకు ధనుర్మాసం ప్రారంభం అవుతుందని దేవస్థానం కారునివాహన అధికారి టి బాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 03/01/2026 న ఆరుద్ర అభిషేకం, నటరాజస్వామి పుర వీధులు ఉత్సవం, రాత్రి ఆరికట్ల ఉత్సవాలు సమయపాలన ఈ విధంగా ఉంటాయని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం దేవ స్థానం కార్యనిర్వాహణ అధికారి టి బాపిరెడ్డి ఒక ప్రకట నలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధను ర్మాసం మంగళవారం నుండి తేది.15/01/2026 గురువారం వరకు ఉంటుంది. ఉదయం 3.00 గంటలకు పురవీధులలో జేగంట పంపుట 4.00 గంటలకు ఆలయ మంగళ వాయిద్యములు 4.15 గంటలకు గోపూజ, తిరుమంజనం కార్యక్రమం. 4.30 గంటలకు పల్లియర పూజ (సుప్రభాతం లేదు) తేవారము ఉంది (తిరువైబావై)5.00 గంటలకు సర్వ దర్శనము 5.00 గంటలకు మొదటి కాల అభిషేకం (సేవలు లేవు) 6.00 గంటలకు రెండవ కాల అభిషేకము ఉంటుంది. 7.00 గంటలకు పరివార నైవేద్యం కార్యక్రమం. 7.30 గంటలకు గొబ్బెమ్మ వార్ల ఉత్సవము జరుగుతుంది. 10.30 గంటలకు మూడవ కాల అభిషేకం (ఉచ్చికాలము) సాయంత్రము 5.00 గంటలకు ప్రదోష కాలాభిషేకం ఉంటుంది. రాత్రి సమయాలలో శు క్రవారం, శనివారము, ఆదివారం, సోమవారము ఈ నాలుగు రోజులలో



రాత్రి 9.00 గంటలకు పల్లియర పూజ కార్యక్రమం ఉంటుంది. మంగళవారం, బుధవారం, గురువారం ఈ మూడు రోజులలో రాత్రి 8:30 గంటలకు పల్లియర పూజ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తేది.03/01/2026 శనివారము ఆరుద్ర అభిషేకము రోజున ఉదయం 3.00 గంటలకు పురవీధులలో జేగంట పంపుట 3.30 గంటలకు ఆలయ మంగళ వాయిద్యములు 4.00 గంటలకు గోపూజ, తిరుమంజనము, సుప్రభాతము తిరువైబావై 4.30 గంటలకు ప్రథమ కాల అభిషేకం, 5.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల గర్భాలయం నందు సంకల్పము, 6.00 గంటలకు లింగోద్భవ కాల, పిష్టి లింగ అభిషేకము, స్వామికి మాత్రమే ఉంటుంది. 7.00 గంటలకు నటరాజ స్వామి వార్లకు అభిషేకం, 7.30 గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 9.00 గంటలకు శ్రీ నటరాజ స్వామి వార్ల గ్రామోత్సవం 10.10 గంటలకు పురవీధులలో గొబ్బి ఉత్సవం, 10.30 గంటలకు ద్వితీయ కాల ఉష్ణోదక అభిషేకం, మధ్యాహ్నము 1.30 గంటలకు తృతీయ (మూడవ) కాల అభిషేకం, సాయంత్రము 5.00 గంటలకు ప్రదోషకాల అభిషేకము రాత్రి 8 గంటలకు ఆరికట్ల ఉత్సవం, 9.30 గంటలకు శ్రీ స్వామి అమ్మవార్ల పురవీధుల ఉత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా భక్తులు పై సమయాల కాలంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్లును దర్శించుకొని కృపాకటాక్షములకు పాత్రులు కాగలరని అని తెలిపారు.

## శాంతీపురం మండల శాఖ ఎస్టియు హర్షం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశము విజయం విద్యాసంస్థలలో నిర్వహించారు. ఇందులో చిత్తూరు జిల్లా ఎస్టియు యూనియన్ ఎన్నికలు





జరిగింది. జరిగిన ఎన్నికలలో శాంతీపురం మండల శాఖ అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఏం రవి ను, కుప్పం విడిషినల్ కన్వీనర్ గా ఏం రాధాక్రిష్ణలకు ఎన్నిక కబడ్డారు. ఈ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షలకు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటామోహన్ కు శాంతీపురం మండల శాఖ తరపున హర్షంవక్తం చేస్తూ మండల శాఖ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉహపతి, వీరభద్ర, చాంద్రశేఖర నాయుడు, ఆనంద్,వెంకట కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శుక్రవారం పూజ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని చవట గుంట శ్రీకృష్ణ ద్రౌపతి సమేత ధర్మరాజుల దేవాలయంలో శుక్రవారం పూజ అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.



ఉభయదారులకు ఆలయ పురోహితులు గౌరీ శంకర్ ఆలయ మర్యాదలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

### - మండల వీఆర్‌ఏల సంఘం..మోహన్

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మండల వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు మోహన్ అన్నారు శుక్రవారం తమ సమస్యలు పరిష్కారం కోసం తాసిల్దార్ మధుసూదన్ రావు కు వినతి పత్రం అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు పే స్కేల్ అమలు చేయాలన్నారు నామిని వీఆర్‌ఏలను చేయాలన్నారు విజయవాడ సిసిఎల్ లో నిర్వహించే



మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు గంగయ్య వెంకటేష్ బి, గీత అనుప్పల్లి గీత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

### - శ్రీకాళహస్తి జడ్జి శ్రీనివాస్ నాయక్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శనివారం 13 వతేదీ జాతీయ లోక్ అదాలత్ కక్షిదారులు అన్ని శాఖలు అధికారులు ఉపయోగించుకోవాలని శ్రీకాళహస్తి 12 వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. శనివారం డిసెంబర్ 13 వతేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కచ్చిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి 12 వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ పోలీసులు, న్యాయవాదుల, అన్ని శాఖలు అధికారులకు ఆదేశాలు అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు



దేశవ్యాప్తంగా రేపు డిసెంబర్ 13 వతేదీ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్ క్రిమినల్, చెక్ బౌన్స్, బ్యాంకు శాఖలకు సంబంధించి ప్రీ లిటికేషన్ కేసులు తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని కచ్చిదారులు సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో సమస్యలు పరిష్కరించుకుంటే సమస్య పూర్తి కావడంతో పాటు అఫీల్ చేసుకునే అవకాశం కూడా ఉండదని తెలిపారు. రేపు డిసెంబర్ 13 వతేదీ ఉదయం 9 గంటల నుండి 5 గంటలు వరకు జరిగే ఈ లోక్ అదాలత్ ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

## పోషకాహారం కోసమే

# పెరటి కోళ్ల పంపిణీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** బాలింతలు, పిల్లలు, గర్భిణులకు పోషకాహారం అందించడమే పెరటికోళ్ల పంపిణీ ముఖ్య ఉద్దేశమని టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు.మండలంలోని మండల కేంద్రమైన పెళ్లకూరు గ్రామం నందు పొదుపు మహిళలకు పెరటి కోళ్లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 24 పంచాయతీలకు గాను మొత్తం 61 మంది మహిళలు పెరటి కోళ్లకోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.ఒక్కో మహిళా 3100 చొప్పున ఒక లక్ష 92 వేల 200 రూపాయల వ్యయంతో 61 మందికి ఒక్కరికి 11 కోళ్లను పంపిణి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ హరికృష్ణ,నాయకులు నేలవల్లి సిద్దులయ్య నాయుడు, ఉచ్చురు ప్రసాద్ రెడ్డి,వెలుగు సిసి నారాయణ పొదుపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# కుప్పం బాదూరులో ఘనంగా రైతు సదస్సు

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధంగా శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు , ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం తిరుపతి ఆధ్వర్యంలో రైతు సదస్సు ఘనంగా జరిగింది ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా దక్షిణ మండల వ్యవసాయ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ వి సుమతి మాట్లాడుతూ రైతులకు ప్రకృతి , సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత, పురుగు మందులు, రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకుంటూ క్రమంగా ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయం పద్దతిలో పంటలు సాగు చేస్తూ ప్రజల ఆరోగ్యం పర్యావరణ సమతుల్యతను కాపాడాలని సూచించారు. శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కృష్ణారెడ్డి కుప్పం బాదూరు, వేమూరు, బుచ్చి నాయుడు పల్లి గ్రామాల్లో విద్యార్థినులతో కలిసి పలు పంట సాగు విధానం రైతులకు అవగాహన కల్పించారు రైతు సమస్యలపై భవిష్యత్తులో వారికి మంచి అనుభవానికి ఉపయోగపడుతుందని తెలిపారు ఈ సదస్సులో స్థానిక టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయ అనుబంధంగా పలు రైతులకు పలు పథకాలను సబ్సిడీలను అందిస్తున్ననదని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా మండల వ్యవసాయ అధికారులు , శాస్త్రవేత్తలు సలహాలను పాటిస్తూ మంచి దిగుబడులు పొంది రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు కుప్పం బాదూరు నుండి అభ్యుదయ రైతు నాదముని మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారని అందులో ప్రధానంగా కలుపు, చీడ పీడల సమస్యలను చీడ పీడ సమస్యలను అధిగమించేందుకు తగిన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని శాస్త్రజ్ఞులను కోరారు రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారిణి మమత, తిరుపతి రూరల్ మండలం వ్యవసాయ అధికారి సుబ్బారావు లు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరంగా వివరించారు ఈ సదస్సులో భాగంగా పలు పంట సాగు విధానాలు, సమగ్ర వ్యవసాయం, జీవన ఎరువులు, నూతన రకాల వివరాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అందిస్తూ చక్కని వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేయగా పలువురు రైతులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సందర్శించారు ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వివిధ విభాగాలకు చెందిన ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ ప్రతిమ, డాక్టర్ నాగ మాధురి, డాక్టర్ జాన్ రైతులకు పలు సూచనలు చెప్పారు ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయం అనుభవం కోఆర్డినేటర్ డాక్టర్ కదిరి మోహన్, డాక్టర్ సునీత, గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సృజన కుమారి, రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పలమనేరుకు చెందిన భార్యాభర్తలు మృతి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మునినారాయణ శెట్టి వీధిలో కాపురముండే సునంద, శివశంకర్ రెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లా బస్సు ప్రమాదం ఘటనలో మృత్యువాత పడ్డారు. శివశంకర్ రెడ్డి ఓ ప్రైవేటు హేచరీస్‌లో పనిచేస్తుండగా, సునంద గృహిణి. ఇదే ఘటనలో చిత్తూరు నందు కాపుర ముండే సునంద తల్లి సైతం చనిపోయారు. సమా చారం అందుకున్న పలమనేరు ఎమ్మార్వో ఇన్బ నాధన్ మృతుల స్వగృహానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నుండి వీరికుటుంబీ కులకు సహాయ సహకారాలఅందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మృతులకు ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. ఏరియా కౌన్సిలర్ బిఆర్సి కుమార్ మాట్లాడుతూ శివశంకర్ రెడ్డి సునంద రెడ్డి తమ వీధిలో కాపురం ఉంటున్నారు తీర్థయాత్రలకు వెళ్లి అకాల మరణం చెందడం తీవ్రంగా బాధిస్తోంది. ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు తదుపరి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.






## రాష్ట్రంలో ఓటమి ప్రభుత్వ పాలన అసమర్థత పాలన

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అసమర్థతగా ఉందని ఏపీ



సిసి అమరావతి పరిరక్షణ కమిటీ సభ్యుడు, పలమనేరు కాంగ్రెస్‌పార్టీఇంచార్జ్ బీవీఎం శివ శంకర్ మాట్లాడుతూ ఏపీలో రైతుల అవస్థలు కనపడవు. గిట్టుబాటు లేక పంటలను తగలబెడుతున్న దృశ్యాలు కనపడవు. కిలో రూపాయి ధర పెట్టే దారుణాలు కనపడవు. తుఫాన్ల ధాటికి సర్వం కొల్పోతే ఆదుకోలేని నిర్లక్ష్యం కనిపించదు. వెల్ఫేర్ హాస్టళ్లలో విద్యార్థుల మరణమృదంగం కనిపించదన్నారు. ఫీజు రీయింబర్స్ చెల్లించక విద్యార్థుల కష్టాలు కనిపించవు. ఆరోగ్య శ్రీ ఆపితే రోగుల పడుతున్న రోదన కనపడదన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరిట చేస్తున్న మోసాలు..వేస్తున్న కత్తెరలు కనిపించమన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో కూటమి నిర్లక్ష్యం రాస్తే రామాయణం.. వింటే మహాభారతం. ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కులను, విభజన హామీలను మీ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టి,తల ఊపమంటే ఊపే గొర్రెల్లా..కూటమి పార్టీలు మారాయి. కాబట్టే, మోడీ రాష్ట్రంలో కూటమి పాలన భేష్ అనిపిస్తోంది. రాష్ట్ర ప్రజలపై మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే విభజన హామీలను అమలు చేయండి. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వెంటనే ఇవ్వండి. ఢిల్లీని మించిన రాజధానిగా అమరావతికి నిధులు ఇవ్వండన్నారు.

## టీటీడీ బోర్డు మెంబర్‌ను కలిసిన జిల్లా మేదర సంఘం అధ్యక్షులు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం టీటీడీ బోర్డు నెంబర్ నాయి బ్రాహ్మణ శాంతారామ్‌ను చిత్తూరు జిల్లా మేదర సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, మేదర సంఘం సభ్యులు వారిని మర్యాదపూర్వ కంగా కలసి శాల్వాతో సన్మానిం చి వారికి వినతిపత్రం అందజే యడం జరిగినది. విషయం తిరుమలలోని మేదరమెట్ట అను ప్రాంతము పేరును కొనసాగించు టకు వినతి పత్రం అందజేయ డం జరిగినది. మా మేదర్లు తిరుమలలో పడమర మడవీధి, ఉత్తర మడవీధి కలిసే చోట వాయువ్య దిశలో మేదర వారు నివసించి స్వామివారికి కైకర్యాలకు కావలసిన గంపలు బట్టలు తట్టలు సిబ్బిలు గతంలో స్వామివారికి బట్టలో లడ్డు ప్రసాదాలు స్వామివారికి గంపల్లో పూలు సమర్పించేవారు. మొదలగునవి తయారు చేస్తూ స్వామివారి సేవలో పాలుపంచు కున్నారు. స్వామివారికి చలవ పందిలు వేస్తూ జీవనం సాగించారు. అందువలన ఆ ప్రాంతం నాకు ఈరోజుకు కూడా మేదరమెట్ట అని పిలుస్తారు. కావున ఈ యొక్క విషయంపై తెలుగు రాష్ట్రాల లోని మేదర కులస్తులు అందరూ చాలా బాధపడుతున్నారు. కావున మా యందు దయవుంచి ఆ యొక్క మేదరమెట్ట ప్రాంతాన్ని యధాస్థితి గానే కొనసాగించి మా యొక్క మేదర కులమునకు న్యాయము చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మేదర సంఘం సభ్యులు పలమనేరు టౌన్ మేదర సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాసులు, సెక్రెటరీ కంచం రామచంద్ర,రాష్ట్ర టిడిపి బీసీ మేదర సాధికార సమితి సభ్యుడు వి వెంకటరమణ, పాల్గొనడం జరిగినది.




## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం వైసిపి నేతలు బాయ్ కట్

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబెద్కర్ భవన్లో శుక్రవారం జరగాల్సిన మున్సిపల్ సమా వేశం జరపకుండ అధిక శాతం పాలకవర్గ సభ్యులు బహిష్కరించి వెళ్లి పోయారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులు తదితర విషయాలపై 52అంశాలతో అజెండా రూపొందించి సాధరణ సమావేశం మున్సిపల్‌కమిషనర్ అన్ని ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని అంబెద్కర్ భవన్లో సమావేశానికి చైర్ పర్సన్ కటకం దీపికతో పాటు వైస్ చైర్మన్లు జలదంకి వెంకట కృష్ణారెడ్డి, షేక్ రఫీలతో కొంత మంది కౌన్సిలర్లు హాజరైనారు. అయితే మున్సిపల్ కమినర్ ఏక పక్షంగా వ్యవహరిసున్నారన్న తీరుపై వైస్‌చైర్మన్ వెంటక కృష్ణారెడ్డితో పాటు కౌన్సిలర్లు దాతా రవి, పాపారెడ్డి చంద్రా రెడ్డి, కావేరిపాకం ఆశోక్ కుమార్, తదితరులు తీవ్రఅగ్రహం వ్యక్తంచేస్తు మున్సిపల్ సమావే శాన్ని బహిష్కరించారు. వారు మాట్లాడుతూ గతంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిబిల్లులు చెల్లించకుండ కొత్తగా చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నా తీరుపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. 2023, 2024లో జరిగిన ఏటి పండుగ సంబరాలకు ఖర్చు పెట్టిన నిధులు చెల్లించకుండ 2025లో జరిపి సంబరాలకు బిల్లులు చేసిన విషయమై ప్రశ్నించారు. ముందు జరిగిన పనులకు సంబం ధించి బిల్లులు చెల్లించాలని కమిషనర్కు చెబుతున్న నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మున్సిపాలిటీకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. వైస్ చైర్మన్, చైర్ పర్సన్ దీపికతో విషయాలను కౌన్సిలరీలకు తెలపాలని అడుగుతున్న పట్టిం కోకపోవడంపై సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. ముందు



జరిగిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించాలని కమిష నర్కు చెబుతున్న నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మున్సిపాలిటీకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు. వైస్ చైర్మన్, చైర్ పర్సన్ దీపికతో పాటు కౌన్సిలర్లు షేక్ షబ్బీర్, కాలగంధ సుమ, గంధవల్లి అరుణ, చదలవాడ కుమార్ తదితరలుతో కలిసి మున్సిపల్ సమావేశాన్ని బాయ్కట్ చేశారు. మరోక వైస్ చైర్మన్ రఫీ సమావేశానికి హాజరైనట్లు సంతకం పెట్టారు. 2021 నుంచి 25 వరకు జరిగిన ఆర్థిక లావదేవిలపై సెంట్రల్ అడిట్ జరపాలని కోరుతూ రఫీ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందించారు. దీంతో మున్సిపల్ సమావేశం వాయిదా వేసినట్లు కమిషనర్ ప్రకటించారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గత 15ఏళ్లుగా నిర్వహిస్తున్న ఏటి పండుగను ఏడాది కూడా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. విజయవంతం చేసేందుకు కౌన్సిలర్లు, అధికారులు సహకరించాలన్నారు. ఈ క్రమంలో ఫొరం కాకపోవడంతో కౌన్సిల్ మీటింగ్‌ను వాయిదా వేసినట్టు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలియజేసారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం -మాజీ ఎమ్మెల్యే

**పలమనేరు మేజర్‌న్యూస్:** అల్లూరి జిల్లా, మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో ప్రమాదం చాలా బాధాకరం 9 మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటేగౌడ. అల్లూరి జిల్లా మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 9 మంది మృతి చెందటం శోచనీయం.. మృతి చెందిన వారిలో ఇద్దరూ పలమనేరు నియోజకవర్గంకి చెందిన వారవ్వడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను.



## లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్

**కుప్పం, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్, కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వారు సంయుక్తంగా నిర్వహించిన మెగా బ్లడ్ క్యాంపుకు దాతల నుంచి మంచి ఆదరణ వచ్చిందని లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ అంబా తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం యొక్క అవశ్యకత ఉందని తెలుసుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు




ఆసుపత్రి యాజమాన్యంతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుప్పం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైస్ ఛైర్పర్సన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో ప్రత్యేకంగా యువత మరీ ముఖ్యంగా వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొనడం అభినందించి దగ్గ విషయం అంటూ యువతను సేవ, బాధ్యత, బంధుత్వం, మొదలగు సద్గుణాల వైపు ప్రయాణింపజేస్తే దానికన్నా మరో ఉన్నతమైన సమాజం ఉండదని తెలిపారు. యువతను, విద్యార్థులను రక్తదానం చేయుటకు ప్రోత్సహించిన లియో క్లబ్ మెంబర్ అనిల్ నాయక్‌ను మెడికల్ సూపర్డెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.విశ్వనాథ్, డా.శ్యామలాదేవి, డా. హరిప్రియ, వారి సిబ్బంది మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ప్రెసిడెంట్ డా.సుదర్శన్, సెక్రటరీ శివ తేవర్, వైస్ ప్రెసిడెంట్ సెల్వం, డైరెక్టర్ సెంథిల్‌కుమార్, సతీష్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం చాలా బాధాకరం

**9మంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల మృతి ఘోరం**
**విచారం వ్యక్తం చేసిన పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి**
**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం**

**పలమనేరు మేజర్‌న్యూస్:** భద్రాచలం నుంచి అన్నవరానికి యాత్రి కులతో వెళ్తున్న ప్రైవేట్ బస్సు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు– మారేడుమిల్లి ఘాట్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం చాలా బాధాకరమని పలమనేరు శాసన సభ్యులు అమర నాథ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ ఘోరమైన ప్రమాదంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన 9 మంది మృత్యువాత పడడమే గాక అందులో పలమనేరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఉండడం చాలా విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో జరుగుతున్న ప్రత్యేక సమావేశాలకు హాజరైన ఆయన ఈ ఘటనపై తక్షణం స్పందించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితుల వివరాల



ను స్థానిక అధికారులను అడిగి తెలుసుకొని వారికి అవసమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఇక ప్రమాదంలో అసువులు బాసిన మృతుల కుటుంబా లకు తన ప్రగాఢ సానుభూతి ని తెలియజేశారు. పలమనేరు కు చెందిన శివశంకర్ రెడ్డి, సునందరెడ్డిలు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించిందని ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన భరోసానిచ్చారు.